18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## చిత్తూరు | తిరుపతి
బుధవారం | 18 సెప్టెంబర్ 2024 | పేజీలు 12


## నారాయణగిరి ఉద్యానవనంలో టీటీడీ ఈఓ తనిఖీలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో, సర్వదర్శనం క్యూలైన్‌లో భక్తులకు నిర్విరామంగా అన్నప్రసాదం, పాలు, మజ్జిగ అందిస్తూ వస్తున్నాం. గత మూడు నెలలుగా ఈ ప్రక్రియ కొనసాగుతోంది.సీనియర్ అధికారులు సైతం రద్దీకి అనుగుణంగా చర్యలు చేపడుతున్నారు. ఇందుకోసం ప్రత్యేక మానిటరింగ్ సిస్టం సైతం ఏర్పాటు చేశాం.శుక్ర, శని అధికారాల్లో అధిక రద్దీ కొనసాగుతూ ఉంటుంది.నేడు శ్రీవారి దర్శనానికి 20 గంటల



సమయం పడుతుంది.భక్తుడు ఇచ్చిన కంప్లైంట్ సీరియస్ గా తీసుకున్నాం. సీసీటీవీ ఫోర్టేజ్ ద్వారా పరిశీలిస్తే అన్న ప్రసాదం, పాలు, మజ్జిగ వితరణలో ఎలాంటి లోపం లేదు. కంప్లైంట్ ఇచ్చిన భక్తుడు అన్నప్రసాదం, పాలు తీసుకున్న దృశ్యాలు నమోదయ్యాయి. 10:45కి కృష్ణతేజ అతిథి గృహం వద్ద క్యూలైన్ లోకి ప్రవేశించారు.రాత్రి 11కి అన్నప్రసాదం, ఉదయం 6 గంటలకు పాలు, 8 గంటలకు టిఫిన్, 10కి పాలు తాగారు. 10:45కి భయ టకు వచ్చి మినిస్టర్‌కు కంప్లైంట్ చేశారు. ఎక్కువ టైం పడుతుందన్న కోపంలో అలా చెప్పమని భక్తులు క్షమాపణ చెప్పారు. నిజంగా సమస్య ఉంటే పరిష్కరించడానికి టీటీడీ సిద్ధం. లడ్డూ క్వాలిటీపై మంచి అభిప్రాయాన్ని భక్తులు వ్యక్తం చేస్తున్నారు.

## మేమంతా మోనార్కులం...
# మమ్మలను ఎవరూ మార్చలేరు..!

**మార్చే సత్తా ఉన్న కూటమి నాయకులెవరు..?**

**కార్వేటినగరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్ల దందా**



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మేమంతా మోనార్కులమని మా హవాను ఎవరు అడ్డుకోలేరని మమ్మలను అడ్డుకునే సత్తా ఏ కూటమి నాయకులకు లేదని కార్వేటి నగరం సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలో ఉన్న కొంతమంది డాక్యుమెంట్ రైటర్లు సవాలు విసురుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉన్న కొంతమంది సిబ్బంది తమ అడుగు జాడల్లో నడుస్తున్నారని గత ప్రభుత్వం నుండి మా అడుగులకు మడుగులలొత్తుతున్నారని, అలాంటి అప్పుడు మమ్మలను అడ్డుకునే వారు లేరని ఘాటైన సవాలు విసురుతూ తమ దందాను కొనసాగిస్తూనే ఉన్నారు. ఈడాక్యుమెంట్ రైటర్లలో ఒకరు ఓ ప్రముఖ దినపత్రికలో ఇదివరలో పని చేసిన వ్యక్తిగా కూడా చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్లు రాసేవారికి లైసెన్సులు లేక పోయినా వారు వాటిని పట్టించుకోకుండా వారి ఇష్టంగా డాక్యుమెంట్లు రూపొందిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ప్రభుత్వ నిబంధన మేరకు చెల్లించవలసిన చార్జీలను వారి కుయుక్తులతో తగ్గించి అమ్మకందారుడు, కొనుగోలు దారుల నుండి పెద్ద మొత్తంలో డబ్బులను గుంజుకుంటున్నారు. ఈ తంతు అంతా కార్యాలయంలో ఉండే అధికారులకు తెలిసినా వారికి అందులో వాటా ఇస్తున్నట్లు తద్వారా వారు ఏది ప్రశ్నించకుండా గుట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ లను పూర్తి చేసి ఇస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అసలు లైసెన్సులు లేని డాక్యుమెంట్ రైటర్లను

మిగతా 2లో

## అక్రమ లేఅవుట్...
# రావిచెరువు కాలువ కట్ట ఆక్రమణ..!

- ముంపు ముంగిట ఎగువ వీరారెడ్డిపల్లి
- చోద్యం చూస్తున్న అధికారులు

**తుడ అనుమతులు ?**
**పురపాలక అధికారులు నిర్లక్ష్యం**
**నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటాం.... ఇరిగేషన్ ఏఈ**



**గూడూరు, మేజర్‌న్యూస్:** ఇరిగేషన్ అధికారుల అవకతవకలు... పురపాలక సంఘం అధికారుల అవినీతి ఎగువ వీరారెడ్డిపల్లి ప్రజల పాలిట శాపంగా మారనుంది. లేఅవుట్ వ్యాపారులతో కుమ్మక్కైన అధికారులు పట్టణ ప్రజలను పట్టించు కోకుండా రావిచెరువు వరద కాలువ కట్టను లేఅవుట్ వ్యాపారులకు దారాదత్తం చేసే పనిలో నిమగ్నమై ఉన్నారని అక్కడి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండవ పట్టణ పరిధిలోని ఎగువ వీరారెడ్డిపల్లి వద్ద ఐదు ఎకరాల భూమిలో లేఅవుట్ వేస్తున్నారు. వ్యవసాయ భూమిని వాణిజ్యపరంగా మార్పు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు కూడా తీసుకోలేదని తెల్సింది. లేఅవుట్‌లో ప్రజా అవసరాల కోసం వదలాల్సిన భూమి కూడ లేదని తెల్సింది. చెరువు కట్ట కిందగా ఉన్న పరంబోకు భూమిని ఆక్రమించుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కట్టకు రియల్ ఎస్టేట్ ప్లాట్లకు మధ్య ఉండాల్సిన బఫర్ జోన్ కూడా లేకుండా ఆక్రమణ చేసి ప్లాట్లు వేస్తున్నారు. ఈ భూమిని రియల్టర్‌లు లేఅవుట్‌కు మార్పు చేసేందుకు కన్వర్షన్‌కు అడ్డదారుల్లో ప్రయత్నాలు చేస్తున్నట్లు తెల్సింది. మల్రిపల్లి మడుగు నుంచి రావి చెరువుకు అక్కడ నుంచి వంకినగుంట, అక్కడ నుంచి గూడూరు పెద్ద చెరువు ద్వార వరద ప్రవాహం వెళ్లాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. ఇప్పటికే రావిచెరువు వరద కాలువ ఆక్రమణలకు గురి కావడంతో భారీ వరదల సమయంలో ఎగువ వీరారెడ్డిపల్లిలోకి వరద నీరు చేరుతుందని స్థానికలు పేర్కొంటున్నారు. అయితే అక్రమ లేఅవుట్ వ్యాపారులతో అధికారులు మిలాఖత్

మిగతా 2లో

# ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం

**చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు, కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దామని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. మంగళవారం చిత్తూరు నగరంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ నందు జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు జిల్లా కలెక్టర్ సుమిత్




కుమార్‌తో కలిసి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అందించారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ 1-19 సం.లు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసేముందు వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్న తరువాత వేయాలని తెలిపారు. చిన్నపిల్లల్లో నులిపురుగుల సంక్రమణం వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషక లోపం కనిపిస్తాయని దీన్ని నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను వేసుకునేలా వైద్యఆరోగ్య శాఖ సిబ్బంధి, విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదగడానికి వ్యక్తిగత పరిశుభ్రత ఎంతగానో తోడ్పడుతుందని, పిల్లలు నులిపురుగుల సమస్యలతో బాధ పడుతున్నట్లైతే బరువు తగ్గి వారి ఆరోగ్య ఎదుగుదల నిలిచిపోయి రోగాల బారీన పడతారని దీనిని నివారించేందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చేతులను శుభ్రంగా కడుక్కోవడం, తదితర అలవాట్లను చేసుకోవాలన్నారు. ప్రతి 1-19 సంవత్సరాల వయస్సు వారికి మధ్యాహ్నం భోజనం తర్వాత ఆల్బెండజోల్ మాత్రను నమలి మింగించాలని, వ్యక్తిగత పరిశుభ్రత గ్రామీణ ప్రాంతంలోని హాస్టల్ విద్యార్థుల్లో అవగాహన లేకపోవడం వల్ల కడుపులో కొంకి పరుగులు, బద్దె పురుగులు,గుండ్రని పురుగులు, నులి పురుగులు గా ఏర్పడి కడుపునొప్పి, బేదులు వచ్చే ప్రమాదం ఉంది.కావున విద్యార్థులందరూ తప్పకుండా ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని నులిపురుగుల రహిత సమాజం గా తీర్చిదిద్దాలని, కౌమారదశ బాలికలు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత , పారిశుద్ధ్యం, రుతుస్రావ పరిశుభ్రత పాటించినట్లయితే రక్తహీనతను నివారించ వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ, ప్రవేట్

మిగతా 2లో

## పేదవారికి కూడు, గూడు, గుడ్డ నినాదంతో ఆవిర్భవించిన పార్టీ టీడీపీ

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**




వివరాలు 4లో

## ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం

(మొదటిపేజీ తరువాయి)

పాఠశాలల్లో నిర్వహిస్తున్నామన్నారు. అడిషనల్ డిఎంఅండ్ హెచ్ఓ వెంకటప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ ప్రైవేటుప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు ఇంటర్మీడియట్, బడి బయట పిల్లలు మొత్తం పాఠశాలలు, విద్యార్థులు 5466, 363888 మంది విద్యార్థులకు మాత్రలు వేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు,మండల విద్యాశాఖ అధికారులు, సిడిపిఓలు కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరుగుతుందనన్నారు. మొదటి రోజు 96.4 శాతం పూర్తి అయిందని, మిగిలిన శాతం 25వ తారీఖున మాపప్ కార్యక్రమంలో పూర్తి చేయాలి. తద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నత లక్ష్యాలను సులభంగా సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ హనుమంతరావు, మాజీ ఎమ్మెల్సీ, మేయర్ దొరబాబు, కటారి హేమలత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ నులిపురుగుల దినోత్సవం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో మండల కేంద్రం, లద్దిగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, అంగన్ వాడి కేంద్రాల పిల్లలకు, ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత ఆల్బెండజోల్ మాత్రలను మింగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి ప్రాథమిక కేంద్రం వైద్యులు డాక్టర్ పూజ,లద్దిగం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ పవన్, యం.పి.హెచ్.ఈ.ఓలు, యం.పి.హెచ్.యస్‌లు, ఏయన్.యంలు, యం.యల్.హెచ్.పిలు,ఆశాకార్యకర్తలు హాజరైనారు.



## ఘనంగా పౌష్టిక ఆహార మాసోత్సవాలు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** జాతీయ పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా మంగళవారం నాగలాపురం మండల కేంద్రంలోని వర్తక సంఘ కళ్యాణ మండపంలో పౌష్టికాహారం మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పిచ్చాటూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిని శోభారాణి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రాధాన్యం, సమస్య నివారణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు. గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.



## భారీ సంఖ్యలో సెల్ ఫోన్లు రికవరీ

**62 లక్షల రూపాయల విలువ గల 310 మొబైల్ ఫోన్లు**

**బాధితులకు మొబైల్ ఫోన్లను అందజేసిన జిల్లా ఎస్పీ, ఎల్ సుబ్బరాయుడు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి సైబర్ క్రైమ్ బృందం 11వ విడతలో రికవరీ చేసిన 310 మొబైల్ ఫోన్లను (విలువసుమారు రూ.62 లక్షలు) జిల్లా ఎస్పీ కార్యాలయం నందు మంగళవారం జరిగిన పత్రికా సమావేశంలో జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు వివరాలను వెల్లడించి, బాధితులకు మొబైల్ ఫోన్లను అందజేశారు. 62 లక్షల రూపాయల విలువ గల 310 మొబైల్ ఫోన్లు పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల నుండి రికవరీ చేయించామని సత్ఫలితాలు ఇస్తున్న మొబైల్ హంట్ అప్లికేషన్ సేవల వలన ఇప్పటి వరకు 11విడతలలో సుమారు రూ.6,41,60,000 విలువగల 3,840 సెల్ ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని అత్యంత సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి బాధితులకు సైబర్ క్రైమ్ బృందం న్యాయం చేస్తోందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో సెల్ ఫోను పోగొట్టుకున్న వారి కోసం ప్రత్యేకంగా తిరుపతి జిల్లా పోలీసు వారు ఏర్పాటు చేసిన9490617873) అప్లికేషన్ సేవల ద్వారా, పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై గతంలో 10 విడతలలో సుమారు రూ.6,07,40,000/- విలువ గల 3,530 సెల్ ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని, గత పక్ష కాలం నుండి ఇప్పటి వరకు 11వ విడతలో మొత్తం రూ.6,41,60,000/-. విలువగల 3,840 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందన్నారు.



# అక్రమ లేఅవుట్.. రావిచెరువు కాలువ కట్ట ఆక్రమణ

(మొదటిపేజీ తరువాయి)

కావడంతో రెండవ పట్టణ పరిధిలోని ఎగువ వీరారెడ్డిపల్లితోపాటు ఇందిరానగర్, జానకిరామ్‌పేట, మాళవ్యనగర్ ప్రజలు కూడ ప్రభావానికి గురై అవకాశం ఉన్నట్లు పేర్కొంటున్నారు. దీనికితోడు ఇందిరానగర్ వద్ద ఉన్న పోలయ్యగుంటనుంచి వచ్చే వరద నీళ్లు వెళ్లే కాలువను కూడ రియల్టర్లు పూడ్చి వేసినట్లు పేర్కొంటున్నారు. దీంతో ఆ వరద నీరంతా పట్టణంలోని నివాస ప్రాంతాలను ముంపుకు గురి చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీనికితోడు రావిచెరువుపైన ఉన్న నెల్లటూరు చెరువు ఆపైన ఉన్న ఇతర చెరువుల వరద నీరు రావిచెరువుకు చేరి అలుగు ద్వార ఈ కాలువకు చేరి గూడూరు పెద్ద చెరువుకు చేరాల్సి ఉంటుందని ఆ ప్రాంత వాసులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఉన్న కాలువ తూములు మరమ్మతులకు గురి కావడంతో భారీ వర్షాల సమయంలో ఎగువ వీరారెడ్డిపల్లిలోకి వరద నీరు చేరిఅగచాట్లు పడుతున్నారు. ఎగువ వీరారెడ్డిపల్లి ప్రధాన రహదారి నుంచి పది మీటర్లు వెడల్పు ఉన్న కాలువ కట్టను రియల్టర్ గత వారం రోజులుగా ద్వంసం చేస్తూ కాలువ లోపల పక్క గోడ నిర్మాణం చేస్తున్నారు. గోడ నిర్మాణం కూడ నాసిరకంగా చేస్తుండడంతో భారీ వరద వస్తే కొట్టుకు పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం రియల్టర్ తన ప్లాట్లు విక్రయానికి ఈ గోడను రక్షణ వారదిగా చూపి వెనుకేసుకోవడం మినహా భవిష్యత్ లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అసలు ఇరిగేషన్ అధికారులు కాలువ కట్టను రియల్టరకు కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేసుకోగా దీని వెనుక పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు తెల్సింది. అభివృద్ధి పేరుతో దాదాపు కోటి రూపాయల విలువైన రెండు ఎకరాల కాలువ కట్టను రియల్టర్‌కు అప్పగించే పనుల్లో సిద్ధం చేస్తున్నట్లు తెల్సింది. రియల్టర్ పట్టణ పరిధిలో ప్లాట్లు వేస్తున్నా పురపాలక సంఘం అధికారులు అవినీతి మత్తులో చోధ్యం చూస్తున్నారు. ప్రతి వార్డుకు సచివాలయం సిబ్బంది ఉన్నా కళ్లెదుటే అక్రమంగా ప్లాట్లు వెలుస్తున్నా చూసీచూడనట్లు



వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో నీటి వనరుల ఆక్రమణలతో వస్తున్న అనర్ధాలు కళ్లెదుట సాక్షాతికరిస్తున్నా అధికారులు అవినీతికి అలవాటుపడి ప్రజలను సమిథలుగా మారుస్తున్నారు. పట్టణీకరణ అభివృద్ధి పేరుతో వరద నీరు వెళ్లే మార్గలను ఆక్రమణలు చేస్తున్నా నిర్లక్ష్యం రేపటి ప్రమాదానికి(ఉప్పెన) నిదర్శనంగా నిలుస్తుంది. అనుమతులు లేకుండా వరద కాలువకట్ట ఆక్రమణ చేస్తూ ప్లాట్లకు దారి ఏర్పాటుపై అధికారులు చర్య తీసుకోవల్సి ఉంది. ఈ వెంచర్‌కు తుడా అనుమతులు కూడ రాలేదని తెల్సింది. అయితే ఈ కాలువ కట్టపై వేస్తున్న రహదారిని చూపి అంకణం లక్ష రూపాయలు అమ్ముతున్నట్లు తెల్సింది. ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేసేందుకు సిద్ధం అవుతున్న ప్రజలు కూడ వరద ముంపు ప్రభావంపై దృష్టి పెట్టి కొనుగోలు చేయాల్సి ఉంది. ఇకనైనా అధికారులు రావిచెరువు కాలువ కట్ట ఆక్రమణను అరికట్టి ప్రజల రక్షణకు పటిష్టం చేయాల్సిన అవసరం ఉంది. దీనిపై ఇరిగేషన్ ఎఇ సురేష్‌ను వివరణ కోరగా రియల్టర్‌లు కాలువ కట్టపై దారి ఏర్పాటుకు అనుమతి అడిగారని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

# మేమంతా మోనార్కులం.. మమ్ములను ఎవరు మార్చలేరు..!

(మొదటిపేజీ తరువాయి)

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో అనుమతించ కూడదు అనే నిబంధన ఉన్న సామాజిక ఉన్నత అధికారి వారిని ఎందుకు అనుమతిస్తున్నారని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా భూముల రిజిస్ట్రేషన్ ల కోసం వచ్చే క్రయవిక్రయదారులకు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధిలో హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటు చేయాలని నిబంధన ఉన్న అవి ఏవి ఈ కార్యాలయ పరిధిలో ఏర్పాటు చేసినట్లు కనుచూపు మేరకు కనిపించడం లేదు. దీనిని బట్టి చూస్తే కార్వేటి నగరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ఈ డాక్యుమెంట్ రైటర్ల దందా ఏ మేరకు కొనసాగుతుందో తెలుస్తోంది. అలాగే ఈ డాక్యుమెంట్ రైటర్ల దందాను అడ్డుకునేందుకు అధికార పక్ష పార్టీ నాయకులు కూడా ముందుకు రాకపోవడం వెనక గల కారణం స్థానికులకు సైతంఅంతు పట్టడం లేదు. దీంతో ఓ అజ్ఞాత వ్యక్తి ఏసీబీ అధికారులకు కార్వేటి నగరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఫిర్యాదు చేసినట్లు తెలియ వచ్చింది. ఆ ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు కార్వేటి నగరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏ క్షణంలోనైనా దాడులు నిర్వహించేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం.

## రంగయ్య నాయుడు మృతికి ఎమ్మెల్యే సంతాపం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** .పలమనేరు మాజీ వైస్ ఎంపీపీ రంగయ్య నాయుడు మృతి పట్ల పలమనేరు శాసనసభ్యులు ఎన్.అమర్నాథ్ రెడ్డి తన సంతాపాన్ని తెలియజేశారు. పలమనేరు మండలం మొరం పంచాయతీ రామాపురం గ్రామానికి చెందిన రంగయ్య నాయుడు అనారోగ్యం కారణంగా ఆసుప్రతిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. పలమనేరు మండల రాజకీయాల్లో క్రియశీలకంగా వ్యవహరించిన రంగయ్య మృతి బాధాకరమని ఎమ్మెల్యే దిగ్భ్రాంతి వ్యక్తపరిచారు.

# 19 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రాపురం మండలంలోని నెత్తకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 19 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ మార్కొండయ్య నాయుడు, జయవేలు తెలిపారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ మండల స్థాయి క్రీడా పోటీలు ఈనెల 19 నుంచి 20 వరకు నెత్త కుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోని అండర్-14, అండర్-17 కేటగిరీలకు చెందిన కబడ్డీ, కోకో, వాలీబాల్, చెస్, యోగ, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను చంద్రగిరి నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వివరించారు. సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రుల డిక్లరేషన్తో పాల్గొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. క్రీడాకారులు వారి వెంట పాఠశాల నుంచి వయసు ధ్రువీకరణ పత్రాలను తీసుకుని రావాలని చెప్పారు. అర్హులైన క్రీడాకారులు స్పోర్ట్స్ యూనిఫామ్‌తో పాటు పాఠశాల నుంచి వయస్సు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు తులసికుమారి తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ బియ్యం స్మగ్లర్లపై ఉక్కుపాదం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రేషన్ బియ్యం స్మగ్లర్లపై నాయుడుపేట అర్బన్ సిఐ బాబీ ఉక్కుపాదం మోపారు. మంగళవారం లారీ, బొలెరో వాహనాల్లో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నారు. మదనపల్లికి చెందిన వ్యక్తులు నాయుడుపేట చుట్టుపక్కల ప్రాంతాల నుంచి రేషన్ బియ్యం సేకరంచి మదనపల్లికి తరలిస్తుండగా ముందస్తు సమాచారం మేరకు శ్రీనివాస అండర్ బ్రిడ్జి వద్ద పట్టుకున్నామాన్నారు. బియ్యాన్ని ఏఎంసి గోదాముకు తరలించిన్నట్లు పేర్కొన్నారు.




## శ్రీహరిపురంలో స్వచ్ఛత భారత్



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పాఠశాల ఆవరణను ప్రతి విద్యార్థి పరిశుభ్రంగా ఉంచుకోవాలి ప్రధానోపాధ్యాయులు జ్ఞానప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం విజయపురం మండలం శ్రీహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఉపాధ్యాయులు వెంకమరాజు, విజయ కుమార్, గోపి, విజయవర్మ పంచాయతీ కార్యదర్శి బాబు, ఇంజినీర్ జగదీష్ పాల్గొన్నారు.

## 20న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

**కుప్పం, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 20న కుప్పం ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంను ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని, నియోజకవర్గ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఈ కార్యకమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు శ్రీకాళహస్తి పట్టణం రాయలసీమ డిగ్రీ కాలేజ్‌లో విద్యార్థులకు డ్రగ్స్, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ నియమాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని శ్రీకాళహస్తి పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.గోపి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలనికోరారు.




## ఎంజీఎం స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎంజీఎం స్కూల్లో గ్రాండ్ పేరెంట్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు యొక్క తాతలు అవ్వలు స్కూల్‌కి మధ్యాహ్నం భోజనం తీసుకుని వచ్చి పిల్లలకు దగ్గరుండి వాళ్ళకి భోజనం తినిపించి వాళ్లతో ఆట, పాటలతో సరదాగా గడిపారు. స్కూల్ తరఫున గ్రాండ్‌పేరెంట్స్ డే సందర్భంగా ఎంజిఎం ఉపాధ్యాయులు, పేరెంట్స్‌తో డాన్సులు, పాటలతో, గేమ్స్‌తో వాళ్లను ఆడించి, పాడించి ఉత్సాహపరిచి వాళ్లకి ప్రైజులు కూడా డిస్ట్రిబ్యూషన్ చేశారు. గ్రాండ్ పేరెంట్స్ మాట్లాడుతూ ఎంజీఎం స్కూల్‌లో ఇలాంటి ప్రోగ్రామ్ జరిపి మా పిల్లలను మమ్మల్ని ఆనందం పరచడానికి ఒక అవకాశాన్ని కల్పించినందుకు ఎంజీఎం స్కూల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం స్కూల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యయేతర సిబ్బంది. గ్రాండ్ పేరెంట్స్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నూలి పురుగుల మాత్రలు సరఫరా జాతీయ నూలి పురుగులు నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలలో అల్బేండోజోల్ మాత్రలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిణి పి. లీలరాణి జడ్పీహెచ్‌ఎస్ దొడ్డిపల్లె ఉన్నత పాఠశాలను సందర్శించి విధ్యార్థులకు అల్బండోజోలు మాత్రలు ఇస్తూ మాత్రాలు యొక్క ఉపయోగాలు వివరిస్తూ ఈ మాత్రలు యాంటీపారాసిటిక్ ఔషాదం ఇది పరాన్న జీవి ముట్టడివలన సంబవించే అనేక వ్యాధుల నుండీ రక్షిస్తుందన్నారు. 1 నుండి 19 సంవత్సరాల వరకు ఉండే వయస్సు పిల్లలు కచ్చితంగా వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర, స్టాఫ్, సిఆర్‌ఎంటిలు రంజిత్ కుమార్, రెడ్డెమ్మ, అంగన్వాడి సూపర్వైజర్ ద్రాక్షాయని, ఏఎన్‌ఎం చాముండేశ్వరి, ఆశా వర్కర్ సావిత్రి, అంగన్వాడి టీచర్ భారతి తదితరులు పాల్గొన్నారు.



## గనుల కార్యాలయం ఎదుట మైన్స్ డీలర్స్ ఆందోళన



**చిల్లకూరు(గూడూరు), మేజర్‌న్యూస్:** మండల కేంద్రం చిల్లకూరులో ఉన్న డివిజనల్ గనులు భూగర్భ ఖనిజ శాఖ కార్యాలయం ముందు సిలికా క్వార్ట్జ్ (ఎండిఎల్) డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. మంగళవారం ఉదయం మైన్స్ ఏడి రంగ కుమార్‌కు సమస్యలను వివరించారు. సిలికా క్వాడ్జి డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, మధుసూదన్‌లు మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఏండిఎల్స్ బ్లాక్ చేయడంతో ఉపాధి కోల్పోయామని, మైనింగ్‌పై నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో మైనింగ్ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించాయని,తెలిపారు. దీంతో మైనింగ్ రంగంపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడ్డ కొన్ని వేల కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో సిలికాను ఒక సంస్థకు అప్ప చెప్పడంతో వారితో కలిసి వ్యాపారం కొనసాగించామని నూతన ప్రభుత్వం ఎండిల్స్ విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో పరిస్థితి దారుణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఇప్పటికే పలుమార్లు డిఎంజి దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శంకర్, రవీంద్రారెడ్డి, శివ, రమేష్, మంజునాథ్ రెడ్డి, యశ్వంత్, అనిల్, వర్మ, నిజాం పాల్గొన్నారు.

## అంటుకట్టే విధానంపై రైతులకు శిక్షణ



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలోని ఉద్యాన శాఖ వారి సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ నందు కూరగాయల్లో అంటుకట్టే విధానం పైన మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం హార్టికల్చర్ ఇండో ఇజ్రాయిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అధికారులు, ఉద్యాన అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్ ఐఏఎస్ మాట్లాడుతూ హార్టికల్చర్ కుప్పం విజన్ డాక్యుమెంట్ గురించి క్లుప్తంగా వివరించారు. అదే విధంగా డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ శ్రీనివాసులు ఐఏఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఉద్యాన శాఖలో ఉన్నటువంటి ఆధునిక పద్ధతులను గ్రామాల్లోని రైతులకు చేరవేయాలని డిజిటల్ మార్కెటింగ్ రైతులకు అలవాటు చేయాలని తెలియజేశారు. కుప్పం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలైన పిబినత్తం, కమతమూరు, దాసేగానూరు, శెట్టిబల్ల చల్దిగానిపల్లి గ్రామాలను సందర్శించి గ్రామాల్లో రైతులు పండిస్తున్న వివిధ రకాల ఉద్యాన పంటలను, పట్టు పరిశ్రమ పంటలను సందర్శించి రైతులతో ముఖాముఖి నిర్వహించడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్ రెడ్డి, ఇండో ఇజ్రాయిల్ ప్రాజెక్ట్ అధికారి బ్రహ్మదేవు, ఏడి హార్టికల్చర్ కోటేశ్వరరావు, పిడి ఏపీఎంఐపి బాల సుబ్రహ్మణ్యం, గుంటూరు నుంచి విచ్చేసిన ఏడి హార్టికల్చర్ శ్రీకాంత్, కుప్పం ఉద్యాన అధికారి డింపు ప్రియా, జిల్లాలోని అందరూ ఉద్యాన అధికారులు పట్టు పరిశ్రమ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదిన వేడుకలను పట్టణ బిజెపి నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు గోకుల్ సర్కిల్ నందు ఆయన జన్మదిన పురస్కరించుకొని పెద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి భారీ కేకును కట్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు నర్సింహులు మాట్లాడుతూ దేశంలో మూడు పర్యాయాలు ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రధానిగా కొనసాగడం జరిగిందన్నారు ఆయన పనితీరుకు ఇది నిదర్శనమన్నారు.

ప్రపంచంలోనే మన భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలిపి పేద ప్రజల అభివృద్ధి కోసం పనిచేసే మహా నాయకుడన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆ దేవదేవుని కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఆయనకు నిండుగా ఉండాలని కోరుకుంటూ రాబోయే రోజుల్లో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో అయూబ్ ఖాన్ బాబు మల్లికా రాణి రాజా జెట్టి లక్ష్మణ్ కుమార్ ఆదినారాయణ టీవీఎస్ వెంకటప్రసాద్ విజయభాస్కర్ రెడ్డి శ్రీనివాసులు మంజునాథ వెంకటరెడ్డి రమేష్ గిరిబాబు నాగరాజు అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి పట్టాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం పరిధిలోని కడపత్ర పంచాయితీలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అర్హులైన లబ్దిదారులకు పట్టాలు పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే డా ' నెలవల విజయ శ్రీ విచ్చేశారు అనంతరం ఆమె చేతుల మీదుగా ఇంటి పట్టాలు పంపిణి చేశారు అనంతరం పాఠశాలలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు తరువాత విద్యార్థిని విధ్యార్థులకు నుల్లు పురుగుల మాత్రలు వేశారు అదే విధంగా పాఠశాల ఆవరణంలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తీర ప్రాంతం గ్రామాల్లో నివసించే వారికి ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం తో పాటు పక్కా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా ముందుకు పోతున్నారని ఆయన ఆదేశాల మేరకు ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతే కాకుండా కొన్ని దశాబ్దాలుగా ఈ ప్రాంతాలకు సరైన రోడ్డు మార్గం లేక చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ రోడ్డు నిర్మాణ పనులకు కావలసిన నిధులను మంజూరు చేసి ఫారెస్ట్ అధికారులతో చర్చించి త్వరలో రోడ్డు పనులు జరిగే లా చూస్తానన్నారు. అనంతరం ప్రజల వద్ద నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో సూళ్లూరు పేట మండల అధికారి దళిత నాయకులు పాకం వెంకట సుబ్బయ్య గొంజి వెంకటేశ్వర్లు తిరుపాలు సుదాకర్ రెడ్డి, చంద్రారెడ్డి, సుబ్రమణ్యం, మండలస్థాయి అధికారులు, కార్యకర్తలు, ఉపాద్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నగర పరిశుభ్రత అందరి బాధ్యత : ఎమ్మెల్యే ఆరణి

**- నగరాన్ని శుభ్రంగా ఉంచుదాం-ఎమ్మెల్సీ**
**- ప్రజలకు అవగాహన అవసరం - కమిషనర్**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మహతి ఆడిటోరియం నుంచి తారకరామ స్టేడియం వరకు నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, కమిషనర్ ఎన్. మౌర్య, కార్పొరేటర్లు నరసింహాచారి, కల్పన, నారాయణ, అధికారులు, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన తిరుపతిని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని అన్నారు. నగరంలో అపరిశుభ్రతకు ఏ ఒక్కరూ తావు ఇవ్వకూడదు అన్నారు. మోదీ స్ఫూర్తితో రాష్ట్రంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమలు చేస్తున్నారని అన్నారు. తిరుపతిని స్వచ్ఛత హి సేవ లో దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా కృషి చేసి తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందామన్నారు. స్వచ్ఛ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగ స్వాములు కావాలని అన్నారు. తిరుపతి పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ లో భాగంగా నగరంలో పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రెండు వారాలు పాటు ఈ కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. నగరంలోని ప్రతి ఒక్కరు తమ ఇల్లు, హాస్పిటల్స్, కార్యాలయాల తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ స్వచ్ఛత హి సేవలో భాగంగా వేస్ట్ ఆర్ట్, వాల్ ఆర్ట్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పారిశుధ్య కార్మికులకు హెల్త్ చెకప్ చేయిస్తున్నామన్నారు. నగరంలో ఖాళీ ప్రదేశాలని శుభ్రం చేసి మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. పరిశుభ్రత అనేది మున్సిపాలిటీ, ప్రభుత్వానిదే బాధ్యత కాదని ఇది అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మహిళా వర్సిటీ వి.సి.ప్రొఫసర్ ఉమా, రిజిస్ట్రార్ రజని, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి, టూరిజం రిజినల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, సెట్విన్ సిఈఓ మురళికృష్ణ, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి శ్రీనివాసులు రెడ్డి, డి.ఈ. విజయ కుమార్‌రెడ్డి, రెవిన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, కె.ఎల్.వర్మ, మేనేజర్ చిట్టిబాబు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాల్లో చంద్రగిరి ఎమ్మెల్యే దంపతులు



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో మంగళవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆయన సతీమణి పులివర్తి సుధా రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, పండ్లు, తామర పూలతో కూడిన సారే సమర్పించారు. ప్రతినెల 100 కేజీల కుంకుమను ఎమ్మె ల్యే దంపతులు అమ్మవారికి సమర్పిస్తు న్నారు. కుంకుమార్చనలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులివర్తి నాని దంపతులను, వేద పండితులు మంత్రోచ్చరణతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# మంత్రి అచ్చెన్నకు సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడుకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ సన్మానించారు. ఈ మేరకు మంగళవారం ఆయనను పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వ కలసి తనకు నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని ఆమె కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కీర్తి, కిరణ్ పాల్గొన్నారు.



## తిరుమలలో ఆగమోక్తంగా అనంత పద్మనాభ వ్రతం



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలో అనంత పద్మనాభ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు టీటీడీ అధికారులు. ఉదయం 6 గంటలకు శ్రీవారి సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుండి ఊరేగింపుగా శ్రీభూవరాహస్వామి ఆలయం పక్కనున్న స్వామివారి పుష్కరిణి చెంతకు అర్చకులు ఆగమోక్తంగా తీసుకువెళ్లి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీవారి సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్వామి పుష్కరిణిలో అభిషేకాదులు నిర్వహించి తిరిగి ఆలయానికి వేంచేపు చేశారు. అనంతుడు అనగా ఆదిశేషుడు. ఆదిశేషుడుపై అనంతపద్మనాభస్వామివారి అవతారంలో ఉన్న శ్రీమహావిష్ణువును ప్రార్థిస్తూ గృహస్థులు సౌభాగ్యంకోసం ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. శ్రీ మహావిష్ణువు అనంతకోటి రూపాలలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ఎంత ప్రాశస్త్యం ఉందో అదేవిధంగా శయన మూర్తిగా శ్రీ అనంత పద్మనాభస్వామికి అంతే వైశిష్ట్యం ఉంది. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశవ్యాప్తంగా ఉన్న 108 శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంత పద్మనాభ వ్రతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల 108 శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ప్రధానమైనది కావడంతో అనంత పద్మనాభ వ్రతాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, ఆనంత పద్మనాభవ్రతం పర్వదినాలలో మాత్రమే చక్రస్నానం నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో శ్యామలరావు, టీటీడీ ఉన్నతాధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

**రేపు తిరుమల శ్రీవారి ఆలయంలో పౌర్ణమి గరుడసేవ :** తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబరు 18వ తేదీన పౌర్ణమి గరుడసేవ జరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా తిరుమలలో గరుడసేవ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.రాత్రి 7 నుండి రాత్రి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు సువర్ణకాంతులీనుతున్న గరుడునిపై తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు.

## పేదవారికి కూడు, గూడు, గుడ్డ నినాదంతో ఆవిర్భవించిన పార్టీ టీడీపీ

**ఎన్టీఆర్, చంద్రబాబు అడుగుజాడల్లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని...**
**- ఇంటి పట్టాలను లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే పులివర్తి నాని**
**- రెడ్డివారి పల్లె పంచాయతీ నాయీ బ్రాహ్మణ కాలనీలో ఎన్టీఆర్ గృహాలు ప్రారంభం...**

**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** పేదవారికి గూడు, కూడు, గుడ్డ నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి మండలం, రెడ్డివారి పల్లి పంచాయతీ, నాయి బ్రాహ్మణ కాలనీలో నూతనంగా నిర్మించిన ఎన్టీఆర్ గృహాలను ఎమ్మెల్యే పులివర్తి నాని మంగళవారం ప్రారంభించారు. లబ్ధిదారులకు పట్టాలను అందించారు. కాలనీకి చేరుకున్న ఎమ్మెల్యే నానికి కూటమి పార్టీల నాయకులు, ఎన్టీఆర్ గృహాల లబ్ధిదారులు అపూర్వ స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. వేద పండితులు ఆశీర్వచనాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. లబ్ధిదారులు నూతనంగా నిర్మించుకుని, మామిడి ఆకుల తోరణాలతో, అరటి మాకులతో అలంకరించుకున్న ఎన్టీఆర్ గృహాలను ఎమ్మెల్యే నాని శాస్త్రోక్తంగా ప్రారంభించి, లబ్ధిదారులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావ కర్త అయిన నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు మా పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇల్లు లేని వారు ఉండకూడదు అన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరికి పక్కా భవనం ఎన్టీఆర్ గృహాల పేరిట మంజూరు చేస్తున్నట్లు తెలియజేశారు. గత ప్రభుత్వం నివాసాలకు యోగ్యం కానీ అటవీ ప్రాంతాలను, నీటమునిగే ప్రదేశాలను ఇంటి స్థలాలుగా కేటాయించిందని, అక్కడ ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకుండా చేతులెత్తేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో జనావాసాలలో నివాసానికి అనుకూలమైన ప్రదేశాలను గుర్తించి ఇండ్ల స్థలాలను లబ్ధిదారులకు మంజూరు చేయనున్నట్లు వివరించారు. పెద్దల అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తామని చెప్పుకొచ్చారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ఎలాంటి సమస్యలకు లోను కాకుండా, సంతోషకర జీవితాన్ని గడపటానికి చంద్రగిరి ఎమ్మెల్యేగా తాను అన్ని విధాల చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఎన్టీఆర్ గృహాల లబ్ధిదారులు, ఇతరులు పాల్గొన్నారు.








## ప్రధాని నరేంద్ర మోదీ పాలన ప్రపంచానికి దిక్సూచి : ఎమ్మెల్యే పాశిం

**గూడూరు రూరల్, మేజర్ న్యూస్:** భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనుసరిస్తున్న పాల విధానాలు ప్రపంచ దేశాలకు దిక్సూచిగా మారిందని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవార ప్రధాని నరేంద్ర మోడీ 74సిజన్మదిన వేడుకలను గూడూర అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక సెంటర్లో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులగా హాజరైన గూడూరు ఎమ్మెల్యేతోపాటు బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి భారీ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం గూడూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో నిర్వహించిన బ్లడ్ క్యాంపును ఎమ్మెల్యే ప్రారంభించారు. రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ బలమైన ప్రధానిగా ఎదిగి దేశభద్రత దేశ రక్షణ కోసం కష్టపడుతూ అనేక పథకాలను ప్రవేశ పెడుతూ, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన చేయడం భారతీయ ప్రజల అదృష్టం అన్నారు. దేశంలోను, రాష్ట్రంలోను కూటమి గవర్నమెంట్ ఏర్పడి మూడు నెలల దాటింది ఇప్పటికీ భారీ మొత్తంలో మన ఆంధ్ర రాష్ట్రానికి ఎక్కువ నిధులు కేటాయించడం రాష్ట్ర అభివృద్ధికి మార్గంగా ఉందన్నారు.




తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన వికషిత్ భారత్, పేదలు, అట్టడుగు వర్గాలకు చేయూత, రైతు సంక్షోమానికి భరోసా, నారి శక్తికి నూతన ఉత్తేజం, భారతదేశ అమృత తరానికి సాధికారత. అందరికీ అందుబాటులో తక్కువ ధరలకు ఆరోగ్య రక్షణ, దేశానికి తొలి ప్రాధాన్యత, విదేశాంగ రూపకల్పన చేసిన ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కరే అన్నారు. ఈ జన్మదినం వేడుకలలో నియోజకవర్గ కో కన్వీనర్ నరేంద్ర, గూడూరు టౌన్ యువ నాయకుడు కే దయాకర్, పట్టణ ఉపాధ్యక్షులు.. నంది మండలం రవీంద్ర రాజు, గుమ్మడి శ్రీనివాసులు, ఐ సురేష్ బాబు,బల్లి ప్రభాకర్ రావు, డాక్టర్ మహేష్, టౌన్ ఓ బి సి అధ్యక్షులు కటికాల సురేష్, ప్రధాన కార్యదర్శి శివ. టౌన్ సీనియర్ బిజెపి నాయకుడు శోభన్ కుమార్. బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని సమష్టిగా విజయవంతం చేద్దాం

**- ఆరోగ్యకరమైన సమాజాన్ని భవిష్యత్ తరాలకు అందిద్దాం**

**- ప్రతి మునిసిపాలిటీ, మండలాలలో గల ప్రభుత్వ వసతి గృహాలను పరిశుభ్రం చేయండి**

**- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఈ ఓపిఆర్‌డిలతో నేటి (సెప్టెంబర్ 17) నుండి ప్రారంభమవుతున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన అంశాలకు సంబంధించి జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరితో కలసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 1 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవా"కార్యక్రమాలను అన్ని మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీలలోనిర్వహించాలని అధికారులందరూ సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. ప్రధానంగా ప్రజాప్రతినిధులను,ప్రముఖులను భాగస్వాములను చేస్తూ స్వచ్ఛతా హి సేవ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.స్వచ్ఛతా హి సేవ నిర్వహణలో ప్రజలు, విద్యార్థుల భాగస్వామ్యం ప్రధానమని వీరి ద్వారా మార్పుమొదలవుతుందన్నారు. షెడ్యూల్ ప్రకారం 15 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలకు సంబంధించి ప్రణాళికలను సిద్ధం చేయాలని డి పి ఓ ను, మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, అవగాహన కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహించాలన్నారు పరిసరాల పరిశుభ్రతను ప్రభుత్వ కార్యాలయాలువిద్యా సంస్థలు, బహిరంగ స్థలాలలో నిర్వహించాలన్నారు. దీనితో పాటు డ్రైనేజి వ్యవస్థను శుభ్రం చేయటం, ఇంటింటి చెత్త సేకరణ పక్కాగా నిర్వహించాలని సూచించారు. గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్ లో ఉన్న జీతాలను చెల్లించాలని ఎక్కడా వారి జీతాలకు సంబంధించి సమస్యలు లేకుండా చెల్లింపులు చేసి వారిని పారిశుద్ధ్య నిర్వహణలో నిమగ్నం చేయాలన్నారు. దీనితో పాటు వాటర్ ట్యాంకులను పరిశుభ్రం చేయాలని క్లోరినేషన్ ప్రక్రియను నిర్వహించేలా పంచాయతీ సెక్రటరీలు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. ప్రతి పంచాయతీ, మునిసిపాలిటీ లో చెత్త కుప్పలను తొలగించాలని, రోడ్డు కు ఇరువైపులా ఉన్న వ్యర్థ పదార్థాల కుప్పలను కూడా శుభ్రం చేయాలని తెలిపారు. ప్రతి మునిసిపాలిటీ, మండలాలలో కల ప్రభుత్వ వసతి గృహాలలో కూడా పరిశుభ్రం చేయాలని, సెప్టిక్ ట్యాంక్ లని శుభ్రం చేయాలన్నారు. ఈ పనిని డ్రైవ్ మోడ్ లో చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం ఆరోగ్య శిభిరాలను నిర్వహించాలని, వారికి హెల్త్ ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ చెల్లిస్తున్నట్లైతే అందుకు సంబంధించిన చెల్లింపులు సరిగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. మునిసిపాలిటీలు, మండలాలలో పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి ఉన్న సిబ్బంధి, వసతులతో ఒక పంచాయతీ,వార్డును పూర్తిగా శుభ్రం చేసిన పిదప మరొక పంచాయతీని ఎంపిక చేసుకొని పనులు చేపట్టాలన్నారు. ఈ విషయంలో కుప్పం మునిసిపాలిటీ,మండలం వారి పనితీరు బాగున్నదని అభినందించారు. మునిసిపల్ కమిషనర్లు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని దీనితో పాటు ట్యాక్స్ కలెక్షన్ పన్నుల వసూళ్లు, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. ఈ వీడియొ కాన్ఫరెన్స్ కు జెడ్ పి సి ఇ ఓ గ్లోరియా, డి పి ఓ లక్ష్మీ డి అర్ డి ఏ, హౌసింగ్ పిడిలు తులసి, పద్మనాభం సాంఘీక సంక్షేమ శాఖ డి డి రాజ్యలక్ష్మి, ఎల్ డి ఎం హరీష్, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇంటింటి ఓటర్ల సర్వే చేపట్టండి - ఓటర్ నమోదు అధికారి



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజకవర్గ చేస్తున్న ఇంటింటి ఓటర్ల సర్వేను వేగంతో నిర్వహించాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎన్.మౌర్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఇంటింటి ఓటర్ల సర్వే నిర్వహణపై మంగళవారం తిరుపతి నగరపాలక సంస్థ సమావేశం మందిరంలో సూపర్ వైజర్లు, అసిస్టెంట్ సూపర్ వైజర్లతో తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటి ఓటర్ల సర్వే చాలా ఆలస్యంగా జరుగుతోందని అన్నారు. ఆలస్యంగా సర్వే చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి సంవత్సరం ఈ సమ్మరీ రివిషన్‌లో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని, ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. మీరందరూ సమన్వయం చేసుకుని ప్రతి ఇంటికి వెళ్లి ఎవరైనా మరణించారా? ఇల్లు మారారా? అడ్రెస్ మార్పులు ఏమైనా ఉన్నాయా? అని వివరాలు సేకరించాలని అన్నారు. , కొత్త ఓటు నమోదు చేసుకునే వారికి 18 సంవత్సరాలు నిండి ఉండాలని, కొత్త ఓటర్ నమోదుకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు పరిశీలించాలని అన్నారు. డూప్లికేట్, షిఫ్టింగ్, మరణించిన ఓట్లలో చాలా జాగ్రత్త వ్యవహారించాలని అన్ని ధ్రువ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఇచ్చిన గడువులోపు వారికి వారికి పరిధిలో ఈ సర్వేని పూర్తి చేయాలని అన్నారు. ఈ సమ్మరీ రివిషన్లో ఏదైనా తప్పులు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహసీల్దార్ బాగ్యలక్ష్మి, డి.టి.జీవన్, తదితరులు ఉన్నారు.

## నులిపురుగుల నిర్మూలనతో పిల్లలు సంపూర్ణ ఆరోగ్యం : తిరుపతి కలెక్టర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నులిపురుగుల నిర్మూలనతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, తద్వారా పిల్లలు ఆరోగ్యవంతులుగా జీవిస్తారని, ఆల్బెండజోల్ మాత్రలు వినియోగంతో నులిపురుగులను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యవంతులుగా జీవించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని కోరారు. జాతీయ నులిపురుగుల నిర్మూలనా నేషనల్ డీ వార్మింగ్ డేలో భాగంగా మంగళవారం పండిట్ జవహర్లాల్ నెహ్రూ నగరపాలక ఉన్నత పాఠశాలలో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని భోజనం చేసిన పిల్లలకు చప్పరించే ఆల్బెండజోల్ 400 ఎం.జి మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలంటే సంపూర్ణ ఆరోగ్యం అవసరం అన్నారు. నులిపురుగుల బారిన పడకుండా శారీరక, మానసిక ఆరోగ్యం, రోగ నిరోధక శక్తి పెంపు కోసం పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. నులిపురుగులు పిల్లల ఎదుగుదల మీద తీవ్రమైన ప్రభావం చూపుతాయని, దీని వల్ల పోషకాహార లోపం ఏర్పడుతుం దని, అంతేకాకుండా రక్తహీనత, ఆకలి లేకపోవడం, అలసట, కడుపునొప్పి, వికారం విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు. ఇలాంటి పరిస్థితులు పిల్లలకు రాకుండా ఉండేందుకు నులిపురుగులను నిర్మూలనకై అల్బెండజోల్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమాన్ని సంవత్సరానికి రెండు సార్లు ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. 2 సం.పైన నుండి 19 సంవత్సరాల పిల్లలు, కిశోర బాలలకు 400 ఎం.జి. మాత్రలు, 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర అనగా 200 ఎం.జి ట్యాబ్లెట్ భోజనం చేసిన తరువాత చప్పరించి మింగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నులిపురుగుల నిర్మూలనకు జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సంబంధిత ఎంపిడిఓ, మునిసిపల్ కమీషనర్లు ఎన్డిడి యాప్ లో మందుల వివరాలు నమోదు



చేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం 4,93,608 మంది విద్యార్థులు ఉండగా అందులో అంగన్వాడీ కేంద్రాల నందు 98405 మంది, ప్రభుత్వ ప్రైవేట్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో 3,15,915 మంది, ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్ మీడియట్ లో 74523 మంది, బడిబయట పిల్లలు(10-19సం) 4765 మంది ఉన్నారన్నారు. వీరందరికీ ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల చప్పరించే మాత్రలను అందేలా చూడాలని డిఎంహెచ్ఓ పర్యవేక్షణ చేయాలని సూచించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం రోజున ఏదేని కారణం చేత డీ వార్మింగ్ చేయబడని పిల్లలకు మరలా సెప్టెంబర్ 25 న మాప్ అప్ రోజున ఆల్బెండజోల్ మాత్రను చప్పరించి మింగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, వైద్యశాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ మాత్రలను అన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ కేంద్రాలకు, ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్లు తదితర విద్యా సంస్థలకు ఉచితంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శ్రీహరి, డిఈఓ శేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జయలక్ష్మి, డిప్యూటీ డి.ఎం., హెచ్.ఓ సుధారాణి, హరిత, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్ బీఎస్కే పద్మావతి, డిపిఎంఓ శ్రీనివాస రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి శాంత కుమారి, లావణ్య, డిప్యూటీ డిఈఓ బాలాజీ, హెచ్ఎం మునిశేఖర్, మునిసిపల్ హెల్త్ అధికారి అన్వేష్ రెడ్డి, ఎ.ఎన్.ఎం లు, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తులకునాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలి

**- టీటీడీ ఈఓ శ్యామలరావు**

**- హెూటళ్ల నిర్వాహకుల అవగాహన కల్పించిన ఈఓ**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తుల ఆరోగ్య భద్రతకు టీటీడీ అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, అందుకే తిరుమలలోని హెూటళ్ల వ్యాపారులకు ఆహార భద్రత విభాగంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు.ఆస్థాన మండపంలో టీటీడీ ఆరోగ్య, ఎస్టేట్స్ విభాగాలు ఆహార భద్రత విభాగం తో కలసి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఈవో ప్రసంగిస్తూ, తిరుమలకు విచ్చేసే భక్తుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఉందన్నారు. అన్ని తినుబండారాల దుకాణాలు, ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఆహార భద్రతా చట్టాలను పాటించాలని, లేనిపక్షంలో ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని హెూటల్ యజమానులందరూ చక్కగా వినియోగించుకోవాలని ఈవో కోరారు. అంతకుముందు ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ పూర్ణచంద్రరావు తిరుమలలోని రెస్టారెంట్లు మరియు తినుబండారాల యజమానులు పాటించాల్సిన పారిశుధ్య పద్ధతుల, చట్టాలు గురించి వివరించారు. టీటీడీ ఈవో చొరవతో తిరుమల హెూటల్ యజమానులకు ఫోస్టాక్ (ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు ఆశాజ్యోతి, వెంకటేశ్వరులు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన ప్రసాద్, విఎస్‌వో సురేంద్ర, ఫోస్టాక్ ట్రైనర్ ఆంజనేయులు, తిరుమల ఆహార భద్రత విభాగం అధికారి జగదీష్, తిరుమలలోని వివిధ హెూటళ్ళ ప్రతినిధులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలు భాగమవ్వాలి: సబ్‌కలెక్టర్

**- స్వచ్ఛత హీ సేవాలో ఎమ్మెల్యే పాశిం**

**గూడూరు, మేజర్‌న్యూస్ :** దేశ వ్యాప్తంగా నిర్వహిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా గూడూరు పురపాలక సంఘంలో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌తోపాటు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం అయినపుడే విజయవంతం




అవుతాయిన పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఎంఎల్ఏతో కలసి శుభ్రపరిచే కార్యక్రమం చేశారు. చీపుర పట్టి వీధులను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ పాశిం మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో పారిశుద్యంపై ప్రత్యే శ్రద్ధ పెట్ట్ఆలని పురపాలక సంఘం అధికారులకు సూచించారు. అందు కోసం ఎన్ని నిధులైనా సమకూర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. పట్టణ సుందరీకరణ కోసం ప్రత్యేక ప్రణాళిక అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు కూడ సహాయ సహకారాలు అందించాలని కోరారు. పట్టణంలో పశువుల సంచారంపై పురపాలక సంఘం అధికారులు ప్రత్యే కంగా చూడాలని వాటి యజమానులు కూడ సహకారం ఇందించాలన్నారు. అంతకు ముందు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఎంఎల్ఏని పుష్ప గుచ్ఛంతో సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు శీలం కిరణ్‌కుమార్, బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు, ఇశ్రయేల్‌కుమార్, నరసింహులు, వెంటకేశ్వర్లురాజు, రహీం పురపాలక సంఘం కమిషనర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో పాల్గొన్న పలువురు ప్రముఖులు




**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ గవర్నర్ నరసింహన్., ఎమ్మెల్యేలు బొల్లి శెట్టి శ్రీనివాస్,ముప్పిది వెంకటేశ్వరరావు, అలమార్లి రాధాకృష్ణ, ఎమ్మెల్సీ రఘువర్మ., సిపాయి సుబ్రహ్మణ్యం.,మహారాష్ట్ర మంత్రి ఉదయ్ సుమంత్ లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## అమృతానందం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఫలాభిషేకం



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని మల్లాంలో వళ్ళీ,దేవసేనా సమేత స్వయంభు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం అమృతానందమయంగా ఫలాభిషేకాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని శతుస్తంభ కళ్యాణ మండపంలో స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు 30 రకాల పండ్లతో అభిషేకించారు.ఆలయ ప్రధాన అర్చకులు మూలం రాజు భాను ప్రకాష్ శర్మ,వేద పండితుల ఆధ్వర్యంలో ఫలాభిషేక కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.భక్తులు తరలివచ్చి ఫలాభిషేకం కార్యక్రమంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు వసతులు ఏర్పాటు చేసి, భక్తులకు తీర్థ, ప్రసాదాలు పంచిపెట్టారు.

## ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం



**ఓజిలి, మేజర్ న్యూస్:** మండలం లోని గుర్రంకొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరు సురేష్ రాజు నివాసంలో సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులను మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు ఆహ్వానించి వారికి ఘన స్వాగతం పలుకుతూ పూలమాలలు వేసి, శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్,తెలుగుదేశం పార్టీ నాయకులు అర్జున్ రాజు, దినేష్ రాజు, కోటి రాజు, శంకర్, జగదీష్, విష్ణు, మల్లికార్జున్ రాజు, మన్మధరావు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త వేయకు పాపం చేయకు : ఎంపిడిఓ



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని ప్రజలు ఎవరూ కూడ రోడ్డుపై చెత్త వేసి పాపం చేయకండి అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.సురేష్ బాబు అన్నారు.మండలంలోని 24 పంచాయతీలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు మేరకు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నెలుబల్లి, కలవకూరు, పుల్లూరు, పునబాకా పంచాయతీల నందు గ్రామ పంచాయతీ కార్యదర్శి సి.హెచ్ మధుమోహన్ దాస్ ఆధ్వర్యంలో, చెంబేడు పంచాయతీ నందు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు,స్థానిక తెదేపా నేతలు,సచివాలయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంటపొలాలపై ఏనుగులు దాడి : భారీగా పంటనష్టం

**- అప్పులు చేసి, పంటవేశామన్న రైతులు**



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలం లోని దుర్గసముద్రం గ్రామపంచాయతీ చారాల సి.యల్.డి.పి నందు సోమవారం రాత్రి దాదాపు 20 ఏనుగులు రైతుల పంటపొలాలను ధ్వంసం చేశాయి.రైతుల కథనం మేరకు దాదాపు ఇరవై ఏనుగులు పుంగనూరు గంగాధరం కు చెందిన వరిమడి మొత్తం తొక్కివేశాయి,అలాగే దక్షిణాది సీతమ్మ,దక్షిణాది చిన్నక్క,పుంగనూరు మునెమ్మ,పుంగనూరు రత్నమ్మ కు చెందిన పంటను పూర్తిగా తొక్కేయడం జరిగింది.ఏనుగులు పంటను తొక్కివేయడం తో రైతులు గ్రామరెవిన్యూ అధికారికి,తాహాశిల్దార్ దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది. ఈ సంఘటన పై స్పందించిన తాహాశిల్దార్ వెంటనే వి.ఆర్.ఓ ను,వి.ఆర్.ఏ ను సంఘటన స్థలానికి వెళ్ళి పంటనష్టాన్ని అంచనావేసి నివేదిక ఇవ్వాలని, సదరు నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని తెలియజేశారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి ...పచ్చదనాన్ని పెంచండి : ఎంపీ దగ్గుమళ్ళ



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కాలుష్యం కోరలు చాస్తున్న నేపథ్యంలో ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, పచ్చదనాన్ని పెంచేందుకు, మొక్కలు నాటాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు పార్లమెంటు ప్రజలకు పిలుపునిచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోడీజీ పుట్టినరోజును పురస్కరించుకొని, మంగళవారం యాదమరి మండలం సమీపంలోని మహాసముద్రం జాతీయ రహదారి పరిసర ప్రాంతాలలో మొక్కల నాటి కార్యక్రమాన్ని నిర్వహించారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు ముఖ్యఅతిథిగా హాజరై.., మొక్కలను నాటారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆధునిక పోకడలు ప్రకృతి వినాశనానికి దారితీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకి పచ్చదనం తగ్గిపోవడంతో.., కాలుష్యం అర్రులు చాస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. మానవుని మనుగడకు అవసరమైన ప్రాణవాయునందించే, చెట్ల పెంపకాన్ని కూడా, ఆధునిక మానవుడు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచానికి ప్రమాదకారిణిగా తయారైన కాలుష్య నియంత్రణకు, పచ్చదనాన్ని పెంచడమే సరైన మార్గమన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి ప్రకృతి పరిరక్షణకు నడుం బిగించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, పిడి కార్తీక్ రెడ్డి, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ మండలానికి సార్వభౌముడు మోదీ



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: దేవలోకానికి దేవేంద్రుడు అధిపతి అయితే భూ మండలంలోని దేశానికి నరేంద్ర దామోదర్ దాస్ మోడీ సార్వభౌముడు అని టిడిపి గాండ్ల సాధికారిక కమిటీ రాష్ట్ర సభ్యులు, జిల్లా గాండ్ల సంఘం నాయకులు జగన్నాథం అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ 74వ పుట్టినరోజును మంగళవారం శివ జ్యోతి నగర్ దివ్యాంగులు వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులచే కేక్ కట్ చేయించి అందులకు పంచిపెట్టారు. మోడీ పుట్టినరోజు అందులో మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం అభయ హస్త గోవింద సేవా మండలి చంద్రమౌళి, పతాంజలి యోగ గురువు ప్రభాకర్ గురువు సంకల్ప హాస్పిటల్ డాక్టర్ సోమేశ్వర్ పాల్గొని దివ్యాంగులకు బెడ్ షీట్స్, టీ షర్ట్స్ , ఫ్రూట్స్, బిస్కెట్, స్వీట్స్ హొటల్ పిఎస్4 యాజమాన్యం ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా అభయ హస్త సేవా మండలి అధ్యక్షులు చంద్రమౌళి దేశ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రధాని మోదీ కి శ్రీవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లెజెండ్ రామచంద్ర, జగన్నాథం మిత్రబృందం కొండ రామారావు, పనబాకం సురేష్, కామేశ్వరి, శేఖర్, శంకర్, ఆముదాల తులసి దాస్ చిట్టిబాబు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ల సీజ్

**- నరసింగాపురం స్వర్ణముఖీలో ఇసుక అక్రమ రవాణా**

**- అధికార పార్టీ వారివి వదిలేస్తున్నారని ఆరోపణ**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలో నరసింగాపురం స్వర్ణముఖి నది నుంచి అక్రమంగా ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను తహశీల్దార్ శివరామసుబ్బయ్య మంగళవారం సీజ్ చేశారు. మండలంలో రెడ్డివారిపల్లికి చెందిన రమేష్, నవీన్, పైడిపల్లికి చెందిన రాందాస్, మరొకరిది మొత్తం నాలుగు ఇసుక ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా తరలిస్తుండడంతో తహశీల్దార్ అటుగా వెళుతుండగా సన్నముఖి నదిని పరిశీలించి అక్రమంగా తరలిస్తున్న డాక్టర్లను గుర్తించారు. వీటిని సీజ్‌చేసి తహశీల్దార్ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, ఖచ్చితంగా సీజ్ చేస్తామని ఆయన తెలిపారు. ఎట్టి పరిస్థితులలో స్వర్ణముఖి నది నుంచి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటామని ఆయన వెల్లడించారు. ఇసుక అక్రమ రవాణా పాల్పడితే గ్రామస్తులు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. కానీ కేవలం ఒక పార్టీ వారిని టార్గెట్ చేస్తూ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారని, అధికార పార్టీ నాయకులు ఇసుక తరలిస్తే అడ్డుకోవడం లేదని, రాత్రిపూట ఇసుక తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.

## పాఠశాలలకు నా వంతు కృషి చేస్తా : విజయబాబు



**పుత్తూరు, మేజర్ న్యూస్:** చిన్న రాజు కుప్పం, చెర్లోపల్లి, నెత్తం పాఠశాల ల్లో మౌలిక సామగ్రి ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తున్నట్టు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు తెలిపారు. అందులో భాగంగా చెర్లోపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు విద్యా సామాగ్రి అందిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం చెర్లోపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలకు ఆయన ఒక బీరువా, కుర్చీలు, నోటు పుస్తకాలు, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ మూడు గ్రామాల్లోని పాఠశాలలకు మరింత సహాయం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇ.రవి నాయుడు, బాలాజీ నాయుడు, ధనపాల్, కుమార్ రెడ్డి, చంద్ర యాదవ్, అజయ్ చౌదరి, పా?ండురంగయ్య, టీచర్ జలజ,శంకర్ మందడి, జయచంద్రరెడ్డి, శ్రీనివాసులు, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పులిగుంటేశ్వరుని గిరి ప్రదక్షిణ



**పెనుమూరు, మేజర్ న్యూస్:** స్వయంభు పులిగుంటేఈశ్వర స్వామి దేవస్థానంలో బాద్రపద మాసం పౌర్ణమి పూజలను అత్యంత వైభవంగా మగవరం నిర్వహించారు. సుప్రభాత సేవ నుండి పార్వతి దేవి సమేత పులిగుంటిఈశ్వర స్వామికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలను కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పులి గుంతేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో పౌర్ణమి పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉత్సవ మూర్తులైన పార్వతీదేవి సమేత పులిగుంటిశ్వర స్వామి కలసవిగ్రహాలక అత్యంత వైభవంగా పాలాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. అనంతరం పార్వతి దేవి సమేత పులిగుంటేశ్వరుడు స్వామిని శేష వాహనంపై 170వ గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా పెద్ద దామరగుంట గ్రామస్తులు రాజారెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి కార్యనిర్వహకులుగా, షణ్ముఖ రెడ్డి, ఆర్ సుబ్రహ్మణ్యం, స్వామి వారి భక్తుల తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 23 లోపు ఈ-పంట నమోదు, ఈ కేవైసి చేసుకోవాలి



**గుడిపల్లి, మేజర్ న్యూస్:** మండలంలో ఈ ఖరీఫ్ 2024 సీజన్ లో రైతులు వారు సాగు చేసిన పంటలను తప్పని సరిగా ఈ సెప్టెంబర్ నెల 23వ తారీకు లోపు ఈ-పంట నమోదు, మరియు బయోమెట్రిక్ లేదా ఓ టీ పి ద్వారా ఈ కేవైసి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు కోరారు. రైతులు పట్టాదారు పాసు పుస్తకం,1బి, మొబైల్ నెంబర్ తీసుకొని వెళ్లి రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు, ఆయన మండలంలోని చిన్నగొల్లపల్లి,సంగనపల్లి,గుడుపల్లి,గుండ్లసాగరం రైతు సేవా కేంద్రాలలో ఈ-పంట నమోదును, ఈ కేవైసి ని పరిశీలించారు. ఈ-పంట నమోదు వలన కలిగే ప్రయోజనాలను తెలియజే శారు. ప్రకృతి విపత్తుల వలన పంటలు నష్టపోతే నష్ట పరిహారం, పంటల భీమా పొందవచ్చని తెలిపారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసా యాధికారి నాగరాజు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పీఎం మోదీ జన్మదిన వేడుకలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** భారతదేశపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 74వ జన్మదిన వేడుకలను వెదురుకుప్పం మండలంలో బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. బిజెపి మాజీ మండల అధ్యక్షుడు బోడి రెడ్డి హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రమైన వెదురుకుప్పంలో వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో జిల్లా మోర్చా ఎస్సీ సెల్ కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్, మండల బిజెపి మహిళా నాయకురాలు లక్ష్మి, నాయకులు విజయ్ కుమార్ రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్టమూరులో ఘనంగా నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



**చిట్టమూరు మేజర్ న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన చిట్టమూరులో భాజాపా మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు అనేక సేవా కార్యక్రమాలతో కొనసా గించనున్నట్లు చెప్పారు. మంగళవారం స్థానిక మండల పరిషత్,రెవెన్యూ,పలు ప్రభుత్వ కార్యాలయాలలో స్వీట్లు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు.ప్రజల కోసం,దేశం కోసం ఆలోచన చేసే మోదీ నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని,మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శరత్ రెడ్డి మోదీ నాయకత్వంలో దేశం పురోగతి చెందుతోందన్నారు.అంతకు ముందు కొత్తగుంట కూడలిలో మిఠాయిలు,భారీ కేకును కట్ చేసి, పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో భాజాపా సీనియర్ నాయకులు వెంకటసుబ్బారెడ్డి, పత్రి బుజ్జయ్య, వంకా రమణయ్య,మేనకూరు రామయ్య,సుంకర రమణయ్య, అల్లెటయ్య, మా కాణి మునిబాబు, పల్లం వెంకటయ్య,పేటా నరేష్ రెడ్డి,దువ్వూరు శ్రీ వర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## రాజుపాలెంలో శరవేగంగా అభివృద్ధి పనులు



**ఓజిలి, మేజర్ న్యూస్:** ఓజిలి మండలం లోని వెంకటరెడ్డి పాలెం పంచాయితీ పరిధి లోని రాజుపాలెం గ్రామంలో హరిజనవాడ కాలనీల్లో జోరుగా అభివృద్ధి పనులు కొన సాగుతున్నాయి. సర్పంచ్ కదిరి లలితమ్మ, నాయకులు బట్ట పృథ్వీకృష్ణ యాదవ్, బట్ట. అనిల్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో సీసీ రోడ్లు, అభివృద్ధి తదితర పనులను ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనులను చేపడుతున్నారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నవీరికి గ్రామ ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు.నూతనంగా ఏర్పడి న సీసీ రోడ్ల నిర్మాణం చేస్తుండడంతోఆయా కాలనీల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రధాన రహదారి మరమ్మతులకు శంఖుస్థాపన



**చిల్లకూరు(గూడూరు), మేజర్‌న్యూస్:** మండల ప్రధాన రహదారి మరమ్మతులకు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీ ల్‌కుమార్ శంఖుస్థాపన చేశారు. మంగళవారం ఉద యం పాలిచర్లవారిపాళెం గ్రామం వద్ద ఆర్‌అండ్‌బి అధి కారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్పెషల్ డిజాస్టర్ రూరల్ ఫండ్ (ఎస్‌డిఆర్‌ఎఫ్) కింద మంజూరు అయిన సుమారు 94 లక్షల రూపా యలు నిధులతో పాలిచర్లవారిపాలెం గ్రామం నుండి అంకులుపాటూరు వరకు 8 కి.మీ పొడవున ఆర్‌అండ్‌బి రహదారి మరమ్మత్తులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారులపై కనీస మరమ్మతులకు దృష్టి పెట్టలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లురెడ్డి, నాయకులు జానకిరామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌యాదవ్, నందకుమార్, సందానీబాష, ప్రవీణ్‌రెడ్డి, మేకల కుమార్, ప్రదీప్, నాగరాజు, మునిశేఖర్, సతీష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు నాయుడు, ఆర్‌అండ్‌బి అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వకర్మ ప్రపంచం లోనే మొట్ట మొదటి వాస్తు శిల్పి : చిత్తూరు కలెక్టర్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** విశ్వకర్మను ప్రపంచం లోనే మొట్టమొదటి వాస్తు శిల్పిగా భావిస్తారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా సచివాలయం లోని పాత గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విశ్వ కర్మ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17 న శ్రీ విరాట్విశ్వకర్మ జయంతి మహోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఈ సందర్భంగా శిల్పకారులను, కళాకారులను గౌరవించుకోవాలన్నారు. విశ్వ బ్రాహ్మణులు తమ అత్యుత్తమ శిల్పకళా నైపుణ్యం తో కర్ర, ఇనుము, పిత్తళి, బంగారం వంటి వస్తువుల రూప కల్పనలో దశాబ్దాలుగా తమ వృత్తినికొనసాగిస్తున్నారన్నారని, వీరి శ్రేయస్సు కోసం ప్రభుత్వం చేస్తుందని, ఆర్థిక సహాయం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరియు మౌలిక వసతులు అంద జేయడం ద్వారా భరోసా కల్పిస్తోందన్నారు. ఈ విశ్వకర్మ జయంతి సంధర్భంగా మనం శిల్పకారులు మరియు కళాకారులు ఎంత ముఖ్యమో గుర్తించాలని, వారి కృషి, వారసత్వం మనం తరతరాలుగా స్మరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ బాషా, డి ఆర్‌డి ఏ పి డి తులసి, సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్యలక్ష్మి, కలెక్టరెట్ ఏ ఓ కులశేఖర్ లతో పాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, ఓవిసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రంభ దొరబాబు, విశ్వకర్మ స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగరత్నం రెడ్డి, కోశాధికారి కృష్ణమాచారి, శివకుమార్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డి పర్యటన విజయవంతం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లో రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి పర్యటన విజయవంతముగా జరిగినది. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి మంగళవారం ఉదయం పదకొండు గంటలా ఇరవై నిమిషాలకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయానికి చేరుకున్నారు. ఆయన వచ్చే సమయానికి కార్యకర్తలు నినాధాలతో స్వాగతం పలికారు.మండల పరిషత్ అభివృది కార్యాలయం మీటింగ్ హాలు లో ఆయన మాట్లాడుతూ అందరం కలసి మెలసి పుంగనూరు అభివృద్ధి కి పనిచేద్దాం అని,త్వరలో పుంగనూరులో ప్యాక్టరీ ప్రారంభమౌతుందని స్థానికులకు ఉద్యోగ అవకాశాలు



వస్తాయని,అలాగే మన ప్రభుత్వం లో భోయకొండ గంగమ్మ దేవస్థానం, అగస్త్రీశ్వరుని కొండ బాగా అభివృద్ధి చేశామని,అలాగే గ్రామీణ ప్రాంత రోడ్లు కూడా అభివృద్ధి చేశామని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారం లో ఉంది కాబటి మా ప్రభుత్వం కంటే ఇంకా బాగా అభివృద్ధి చేయాలని, మా వంతుగా సహాకరిస్తామని,గతం లోనే గడ్కారీ ని కలసి కర్ణాటక బార్డర్ నుండి పుంగనూరు రొంపిచెర్ల క్రాస్ వరకు నేషనల్ హైవే ఏర్పాటు చేయాలని ఈ ప్రాజెక్టుకు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ద్వారా వినతి పత్రం ఇప్పించామని, దీనికోసం పార్లమెంట్ లో కూడా మాట్లాడుతానని,చౌడేపల్లి మంచినీటి సౌకర్యార్థం వాటర్ గ్రిడ్ పాజెక్ట్‌కు సర్వే అయ్యి ప్రారంభం కోసం ఉందని, అలాగే ప్రజా సమస్యల పై అనునిత్యం స్పందిస్తూ,మా వంతుగా అభివృద్ధికి సహాయ సహాకారాలు అందిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి,సుధీర్ రెడ్డి,మాజీ మండలాధ్యక్షులు కూరపర్తి అంజిబాబు,జడ్పిటీసి నడింపల్లి దామోదర్ రాజు,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ కళ్యాణ్ భరత్,మండల వైస్ యం.పి.పి సుధాకర్ రెడ్డి, రుక్మిణమ్మ, సర్పంచులు వరుణ్ భరన్, నాగభూషణం రెడ్డి , శంషీర్, కృష్ణారెడ్డి, రఘురామి రెడ్డి, నాయకులు మిద్దింటి కిషోర్, శ్రీనివాసులు రెడ్డి,హరీష్ రాయల్, పద్మనాభ రెడ్డి, పి.ఎ.సి.యస్ చైర్మన్ రవిచంద్రారెడ్డి, జంగాలపల్లి వెంకట్రమణ, యం.పి.టి.సి శ్రీరాములు, మైనారిటీ నాయకులు అల్తాఫ్ భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ భారత మండలానికు సార్వభౌముడు మోదీ

**- అంధుల మధ్య ఆనందంగా ప్రధాని పుట్టినరోజు వేడుక**



**తిరుపతి కల్చరల్ మేజర్ న్యూస్:** తిరుపతిలో దేవలోకానికి దేవేం ద్రుడు అధిపతి అయితే ఈ భూ భారత మండలానికి భారతదే శానికి అధిపతి సార్వభౌముడు నరేంద్ర దామోదర్ దాస్ మోడీ అని తిరుపతి జిల్లా గాండ్ల సంఘం నాయకులు టిడిపి గాండ్ల సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు వి. జగన్నా థం అన్నారు. మంగళవారం స్థానిక శివ జ్యోతి నగర్ దివ్యాంగుల వసతి గృహం నందు భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ 74వ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగులచే కేక్ కట్ చేయించి అందుల మధ్య ఆనందంగా మోడీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అభయ హస్త గోవింద సేవా మండలి చంద్రమౌళి పతాంజలి యోగ గురువు ప్రభాకర్ గురువు మరియు సంకల్ప హాస్పిటల్ డాక్టర్ సోమేశ్వర్ వీరు పాల్గొని దివ్యాంగులకు బెడ్ షీట్స్ , టీ షర్ట్స్ , ఫ్రూట్స్ , బిస్కెట్ , హెూటల్ పి ఎస్ 4 యాజమాన్యం వారిచే స్వీట్స్ , మిక్చర్ ప్యాకెట్లను అందజేశారు . ఈ సందర్భంగా అభయ హస్త సేవా మండలి అధ్యక్షులు చంద్రమౌళి మాట్లాడుతూ రాజు బాగుంటే దేశంలో ప్రజలందరూ బాగుంటారని కనుక మన దేశ ప్రధాని మోడీ కి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు నిండుగా ఉండాలని కోతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . అలాగే అన్నింట ప్రతిభ చూపి దేశ ఖ్యాతిని గడించినందుకు గర్వంగా ఉందని అందులుగా పుట్టినందుకు ఆనందించాలని మీరు మాకు దేవతామూర్తులుగా భావించి కళ్ళు ఉన్న మేము మీకు ఈ సాయం చేస్తున్నామని ఎప్పుడు ఎలాంటి సమయంలోనైనా ఎలాంటి సాయం అయినా మీకు చేయడానికి అభయ హస్త గోవింద సేవ మండలి తరఫున సాయం చేయడానికి మేమంతా ఉన్నామని అన్నారు ఈ కార్యక్రమంలో లెజెండ్ రామచంద్ర జగన్నాథం మిత్రబృందం కొండ రామారావు పనబాకం సురేష్ కామేశ్వరి శేఖర్ ,శంకర్ ఆముదాల తులసి దాస్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన సినీ నిర్మాత

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండల నూతన ఎస్సై గా కె.నాగరాజు ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని కలవకూరు గ్రామానికి చెందిన ప్రముఖ సినీ నిర్మాత తూముల కోటి స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై నాగరాజు ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు సమన్వయం అందిస్తూ, సమస్యలు పరిష్కరిస్తూ, శాంతి భద్రతల పరిరక్షించడానికి కృషి చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వ్యవహరించాలని కోరారు.ఆయన వెంట చైతన్య తదితరులు ఉన్నారు.



# శుద్ధమైన తాగు నీటిని ప్రజలకు అందించటమే ప్రభుత్వ లక్ష్యం

## సూపర్ సిక్స్ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని

## పొలం పిలుస్తోంది పోస్టర్‌ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** శుద్ధమైన తాగు నీటిని ప్రజలకు అందించటమే ప్రభుత్వ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ముందుకు సాగుతున్నట్లు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు తాగడానికి మంచినీరు అందిస్తాను అని ఇచ్చిన మాట ప్రకారం సుద్ధమైన మంచినీటిని ప్రజలకు అందించడమే లక్ష్యంగా చేస్తున్నానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఇందులో భాగంగా చంద్రగిరి నియోజకవర్గంలో రామచంద్రాపురం మండలం, పి.వి.పురం పంచాయతీ, బలిజపల్లి గ్రామంలో, కమ్మకండ్రిగ పంచాయతీ, మిట్టూరు ఏఏడబ్ల్యూ కాలనీలో, సి.రామాపురం పంచాయతీలలో మంగళవారం వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకి ఉమ్మడి పార్టీ కార్యకర్తలు మేళతాళాలతో స్వాగతం పలికి శాలువా కప్పి, గజమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని రిబ్బన్ కత్తరించి కొలాయి తిప్పి నీటిని సరఫరా చేరారు. ఆయన మాట్లాడుతూ సర్వ ప్రాణులకు నీరు జీవనాధారమని చెప్పారు. కలుషితమైన నీటిని తాగి ఎంతోమంది అనారోగ్యం పాలవుతున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా అమలపరుస్తున్నట్లు ఎమ్మెల్యే నాని తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నదని అన్నారు. ప్రతి గ్రామంలో రక్షిత మంచినీటి పథకాలను ఆధునిక సాంకేతికతో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.



### పొలం పిలుస్తోంది పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

చంద్రగిరి ఎమ్మెల్యే రామచంద్రపురం మండలం, రామాపురం పంచాయతీలో జరుగు పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చంద్రికలు ఎమ్మెల్యే పులివర్తి నాని విచ్చేశారు. అధికారులు కూటమి పార్టీ నాయకులు ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు. అధికారులతో కలిసి పొలం పిలుస్తుంది పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అనధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, నరసింహారెడ్డి, ముని రామిరెడ్డి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు, ధనుంజయ రెడ్డి, సి.రామాపురం సర్పంచ్ సుబ్రహ్మణ్యం రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జీవరత్నం యాదవ్, సునీల్ యాదవ్, గిరిధర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, వెంకటేష్ రెడ్డి, కానాల ప్రసాద్ రెడ్డి, హరిబాబు, రవి, గుండికాయల సుధాకర్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు సంజీవ హరి రాయల్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రపంచం మెచ్చిన నేత ప్రధాని నరేంద్ర మోదీ

## మోదీజీ పాలనా దక్షత వల్లే భారత్ అన్ని రంగాలలో రాణిస్తోంది.. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రపంచం మెచ్చిన నేత దేశ ప్రధాని నరేంద్ర మోడీజి అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు. భారత ప్రధాని నరేంద్ర మోడీజీ పుట్టినరోజు వేడుకలను చిత్తూరులోని నాగయ్య కళా క్షేత్రంలో బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీజీ సమర్థ నాయకత్వం వల్లే భారతావని అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని తెలిపారు. దేశంలోని అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలను అమలుపరిచి, వారికి చేరువచేయడం నరేంద్ర మోదీ పాలనాధ్యక్షతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ హేమలత, మాజీఎమ్మెల్సీ దొరబాబు, బిజెపి నాయకులు శ్రీనివాసులు, చిట్టిబాబు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తండ్రి చెన్నకేశవ నాయుడు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, వక్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**గూడూరు నియోజకవర్గం :**
1. చిల్లకూరు, 2. కోట

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. డక్కలి, 2.బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.పాకాల, 2.చిన్న గొట్టికల్లు, 3.ఎర్రవారి పాలెం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



నేటి దినపత్రిక సూర్య www.suryaa.com 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

నిజాన్ని నిర్భయంగా నిరంతరం.. ప్రజా అభిప్రాయాలను ప్రచరిస్తూ..
దినదినాభివృద్ధి చెందుతూ.. 17 వసంతాలు పూర్తి చేసుకొని
18వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నేటి దిన పత్రిక సూర్య యాజమాన్యానికి,
సిబ్బందికి, జర్నలిస్టు సోదరులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు..

మీ... ASVAMEDHA Infra Developers LLP
CHITTOOR

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## ఎస్ఐని కలిసిన తేదేపా సీనియర్ నాయకుడు



**ఓజిలి,మేజర్ న్యూస్:** ఇటీవల నూతనంగా ఓజిలి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కె. స్వప్నని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యూనిట్ ఇంచార్జ్ పాదర్తి ప్రకాష్ నాయుడు మంగళవారం పోలీస్ స్టేషన్లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పేదవారికి, సామాన్య ప్రజలకు పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరిగేలా చూడాలని కోరారు. చూడాలని కోరారు. మహిళలు మండలానికి అధికారులకు రావడం సంతోషంగా ఉందన్నారు. అన్ని రంగాల్లో మహిళ రాణించడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని మొదటి నుంచీ సీఎం చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశార న్నారు. అందులో భాగంగానేమహిళలను ఆర్థికంగా ప్రోత్సహిం చారన్నారు. ఆయన ముందుచూపుతో ఆలోచిం చడం ద్వారా అనేక సంస్కరణలు జరిగాయ న్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో మహిళలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారన్నారు. మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా పథకాలు అమలు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ఆయన ముందుకు వెళు తున్నారన్నారు.

## నులిపురుగుల సంక్రమణను నిర్మూలించండి



**కార్వేటి నగరం:(మేజర్ న్యూస్):** కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వారి సహకారంతో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ విజయులు రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ధనంజయ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆల్బెండజోల్ మాత్రలను కనీసము ప్రతి ఆరు నెలలకు ఒకసారి తీసుకుంటే నులిపురుగుల సంక్రమణను సులభముగా నిర్మూలించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ నుండి శిరీష, మంజుల కళాశాల అధ్యాపకులు బాలసుబ్రహ్మణ్యం ఆచారి, లతా తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 220 మంది విద్యార్థులు ఆల్బెండజోల్ మాత్రలను తీసుకున్నారు.

## రాస్ వృద్ధాశ్రమంలో స్వీట్లు పంపిణీ



**కార్వేటినగరం, (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు భారత ప్రధానమంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని, శ్రీ సరస్వతి శిశు మందిర్ నందు పిల్లలకు చాక్లెట్లు బిస్కెట్లు పంచి ఘనంగా జన్మదిన ఉత్సవాలను నిర్వహిం చడం జరిగింది. అదేవిధంగా గాంధీభవన్ వృద్ధాప వసతి గృహంలో పండ్లు బిస్కెట్లు పెంచడం జరిగింది. ఈ జన్మ దిన ఉత్సవాలను నేటి నుంచి 27 తారీఖు వరకు వివిధ సేవా కార్యక్రమాలను, ఈ పది రోజులపాటు జన్మదినోత్సవాలను నిర్వహిస్తూ, తమ అభిమానాన్ని చాటు కుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నడింపల్లి యువరాజు, రామిశెట్టి రాజశేఖర్, కుమార్ రాజు, శాంతన వర్మ రోశయ్య శ్రీ హరి. తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ప్రత్యేక పూజలు



**కార్వేటి నగరం, (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో పెరిటాచి నెల మొదటి మంగళవారం అమ్మవారిని మహాలక్ష్మి అవతారంలో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఉదయం అమ్మ వారికి, పాలు, పెరుగు, తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజే శారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## స్నేహమంటే ఇదేరా...



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** కలిసిమెలసి చదువుకున్న మిత్రుడు అనారోగ్యంతో బాధపడుతుండడం చూస్తూ ఉండలేక అతని ఆరోగ్యం బాగుపడాలని స్నేహితులు నెల్లూరుకు వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఉదారతను చాటుకున్నారు. వెదురుకుప్పం మండలం మొండి వెంగనపల్లి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం ఇటీవల అనారోగ్యానికి గురై నెల్లూరులో మమత వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న స్నేహితులు కుప్పం మండలం తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కావలి శ్రీరాములు, ఎస్ జి ఎస్ కళాశాల మిత్రబృందంతో వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్నేహమంటే ఇదేరా .. అన్నట్లు పలువురు ప్రశంసిస్తున్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు




**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పేదలకు అన్నదానం, గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ భారత్‌ను విశ్వ గురువుగా చేయాలని పరితపించే నాయకుడు నరేంద్ర మోడీ అని తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప మాట్లాడుతూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన తెలియజేశారు, తిరుపతి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రధాన నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా బీజేవైఎం ఆధ్వర్యంలో భోజనాలు పంపిణీ మరియు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నగర అధ్యక్షులు శివశంకర్, తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బైరప్ప, మరియు బిజెపి రాష్ట్ర నాయకులు గాలి ప్రకాష్ నాయుడు, అసెంబ్లీ కో కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, ప్రదీప్ నవీన్ కిరణ్ మరియు బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి రిషిక ఓణీల అలంకరణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**-చిన్నారులకుఅక్షింతలు వేసే ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు**



**ఓజిలి, మేజర్ న్యూస్:** ఓజిలి మండలంలోని కురుమకొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మొద్దు చంద్ర తమ్ముడు మొద్దు ఇంద్ర కుమార్తె సాయిరిషిక,సాయి అస్మిత చిన్నారులను ఓని అలంకరణ వేడుకలలో పాల్గొని ఆ చిన్నారులకు అక్షింతలు వేసి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులు ఆశీర్వదించారు. ఓణీల కార్యక్రమా అంగరంగ వైభవంగా భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులు, మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఓణీల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎమ్మెల్యే దంపతులకు ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మొద్దు చంద్ర తమ్ముడు మొద్దు ఇంద్ర ఘన స్వాగతం పలికి గజ మాలలతో సత్కరించి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, వల్లూరు మురళీధర్ రావు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్.ఖలీల్ భాషా, గుర్రంకొండ ఉపసర్పంచ్ వినోద్ కుమార్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్,సురేష్ రెడ్డి, ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ అల్లాబక్షు, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మొద్దు చంద్ర, కార్తీక్ రాజు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, పరంధామరాజు, ప్రభాకర్ నాయుడు, కిషోర్ కుమార్ రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధికి కొనసాగుతున్న విరాళాలు



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు విస్తృతంగా వస్తున్నాయి. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని రైతు బజార్ కి చెందిన వ్యాపారస్థులు మనపాటి శ్రీనివాసులు, జోగి శివకుమార్, సుధాకర్,ప్రమీల, మణి, ఖాదర్ బాషా తదితరులు 25 వేల రూపాయులు చెక్కు ను శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ క్యాంప్ కార్యాలయన్ నందు అందించారు. గూడూరు పట్టణం స్వర్ణాంధ్ర భారతి ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్ పిల్లలు సేకరించిన విరాళాలు మరియు స్కూల్ సిబ్బంది కలసి 65420 రూపాయులు చెక్కు ను శాసన సభ్యులుకి క్యాంప్ కార్యాలయం నందు అందించారు. గూడూరు పట్టణం చెన్నూరు కి చెందిన చేనేత కార్మికులు కలసి 50 వేల రూపాయులు నగదు మరియు 20 వేల రూపాయలు విలువ చేసే చీరలను ఎంఎల్ఏకి క్యాంప్ కార్యాలయం నందు అందించారు. పట్టణం కి చెందిన గుండ్ల గోవింద రాజులు కార్మికులు కలసి 50వేల రూపాయులు చెక్కును ఎంఎల్ఏకి అందించారు. ఈ సందర్భంగ ఎంలెఏ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులో బాధితులైన ప్రజలను ఆదుకునేందుకు అన్ని వర్గాల ప్రజలు కదరలి రావడం శుభపరిణామం అన్నారు. చిన్నారులు సైతం కదలి వచ్చి పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి ముఖ్యమంత్రి సహాయనిధికి అందించడం ముఖ్యమంత్రిపై ప్రజలకు ఉన్ననమ్మకం అభిమానం అన్నారు. విరాళాలు అందిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## వైసీజేమ్స్ పాలిటెక్నిక్ కళాశాలకు క్రీడ సమాగ్రి వితరణ

**కుప్పం, మేజర్ న్యూస్:** వై.సి.జేమ్స్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డా.సునీల్ రాజ్ క్రీడ సామాగ్రిని వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం లయన్స్ క్లబ్ వారు వై.సీ.జేమ్స్ పాలిటెక్నిక్ కళాశాలకు క్రీడ సమాగ్రిని వితరణ చెయ్యాలని అక్కడ ఉన్న విద్యార్థులు క్రీడలలో రాణించాలని ఆశించి వారు ముందుకు రావడం అందుకు అవసరమైన నిధులు కోసం మా బి.సి.యన్ విద్యాసంస్థలను లయన్స్ క్లబ్ వారు కోరగా క్రీడ సామాగ్రిని వితరణ చేయడం జరిగిందన్నారు.అదే విదంగా లయన్స్ క్లబ్ అడ్వైసర్ డా.ఎ.మహేష్ మాట్లాడుతూ అడిగిన వెంటనే మరు మాట మాట్లాడకుండా విద్యార్థుల క్రీడ అభివృద్ధికి యాభై వేల రూపాయల విలువ గల క్రీడ సామాగ్రిని ఆయన అందించారన్నారు.డా.సునీల్ రాజ్ ఎప్పుడు కుప్పం ప్రాంత విద్యా.మరియు క్రీడ అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.తమ కళాశాలకు క్రీడ సామాగ్రిని అందించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ డా జగన్నాధరావు తమ కళాశాల విద్యార్థులు క్రీడ సామాగ్రిని అందించినందుకు డా.సునీల్ రాజ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కళాశాల తరుపున ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది డా.సునీల్ రాజ్ కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పి.జి.సెల్వం,సెంథిల్, ప్రసాద్, చరణ్, కృష్ణమూర్తి, జ్యోత్స్న , శిరీష ,కళాశాల పి.డి.డా రమేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## అరవపాలెం ఉన్నత పాఠశాలకు 5 కూలింగ్ క్యాన్లు వితరణ

**చిట్టమూరు మేజర్ న్యూస్:** చిట్టమూరు మండలం అరవపాలెం ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు అవసరమైన ఐదు కూలింగ్ క్యాన్లను తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు కాపులూరు చెంచురామయ్య ఆచారి సొంత నిధులతో అందజేశారు. ఆ మేరకు మంగళవారం పాఠశాలలో స్థానిక ప్రధానోపాధ్యాయులు ఏ ప్రభావతికి అందజేశారు. గత నెలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన కాపులూరు చెంచురామయ్య తాగునీటి కోసం బారులు తీరిన విద్యార్థుల అవస్థలు కళ్లారా చూసి సొంత నిధులతో ప్రతి తరగతికి ఒక వాటర్ క్యాన్ ఉండేలా కూలింగ్ క్యాన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల తాగునీటి అవసరాల కోసం కూలింగ్ క్యాన్లను అందించిన చెంచురామయ్య,నాగూరయ్య లకు ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.



## హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడపాలి



**కార్వేటినగరం, (మేజర్ న్యూస్):** ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సిఐ హనుమంతప్ప, ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. కార్వేటినగరం మండలం, కొల్లాగుంట చెక్ పోస్ట్ సమీపంలో సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేసి, మోటార్ సైకిల్ వాహనదారులకు హేల్మేంట్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది, వాహనదారులకు హేల్మేంట్ ధరించడం యొక్క ఆవస్యకతను వివరిస్తూ, రోడ్డు ప్రమాదంలో తలకు గాయం కలగడం వలన ప్రాణాలకు ప్రమాదం అని, వారి కుటుంబసభ్యులు రోడ్డున పడే అవకాసం వున్నదని తెలిపిడమైనది. అదేవిదంగా ఇకమీదట ఖచ్చితం హేల్మేంట్ ధరిస్తామని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపమని సదరు వాహనదారుల చేత ప్రమాణం చేయించడమైనది. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ లేదా యమపురికే

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** నీ కోసం ఇంటి దగ్గర అమ్మొంటుంది. కడుపు కోత కోయకు అంటూ చౌడేపల్లి పోలీసులు వినూత్నంగా హెల్మెట్ ధారణ పై వాహనదారులకు అవగాహన కల్పిస్తూ, హెల్మెట్ ధరించని వారికి ఫైన్లు వేస్తూ హెచ్చరిస్తున్నారు. ఈ సందర్భంగా పుంగనూరు రూలర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం భూపాల్ మాట్లాడుతూ మనం పుట్టిన వెంటనే నడవలేమని,మనం నడక నేర్చుకోవడానికి సమయం పడుతుందని,అప్పుడు మన తల్లిదండ్రులు మనకు నడక విషయం లో ఎన్నో జాగ్రత్తలు చెప్తారని,అలాగే పెద్దయ్యాక ద్విచక్రవాహనం పై వందస్పీడుతో వెళ్తుంటే వాళ్ళను నివారించక,హెల్మెట్ వేసుకోమని చెప్పక ఎందరో ప్రాణాలు పోగొట్టుకున్నారని,అలాగే ప్రతి వాహన దారుడు విధిగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. హెల్మెట్ లేకపోయినా,తాగి వాహనాలు నడిపినా చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



## ఊట్ల ఆగస్తేశ్వర స్వామి వారికి నిత్యం జలంతో అభిషేకం జరిగే పుణ్యదామం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** బాద్రపద పౌర్ణమి సందర్భంగా తిరుపతి జిల్లా, రామచంద్రపురం మండలం వై ఆర్ కండ్రిగ అటవి సమీపంలో వున్న ఊట్ల ఆగస్తేశ్వర స్వామివారికి నిత్యం జలంతో అభిషేకం జరిగే పుణ్యధామం అభిషేకాలు ప్రత్యేక పూజలు ఎకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ నిర్వహించారు. వచ్చిన భక్తులు స్వామిని దర్శించుకొని అన్నప్రాసదాలు స్వీకరించి వెళ్లారు.. ఈ కార్యక్రమంలో మురగారెడ్డి, వేణుగోపాల్, సందీప్, హరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులుకు నులి పురుగు మందులు తప్పనిసరి -వైద్యాధికారిణి

వెదురుకుప్పం, మేజర్ న్యూస్: విద్యార్థులు నులి పురుగు మందులను తప్పనిసరిగా వాడాలని పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ సురేఖ కోరారు. మంగళవారం జాతీయ నులి పురుగు దినోత్సవం ను పురస్కరించుకొని వెదురు కుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నులి పురుగు మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మోహన మురళి మాట్లాడుతూ నులి పురుగు లు కారణంగా విద్యార్థులు కడుపునొప్పి, అజీర్తి, లాంటి సమస్యలతో సతమతమవుతుంటారని, దీని నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ పట్టుబాల కృష్ణారెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవ గొప్ప కార్యక్రమం : ఎంపీడీఓ

**ఓజిలి, మేజర్ న్యూస్:** స్వచ్ఛత హి సేవ గొప్ప కార్యక్రమం అని, అందరూ పాల్గొంటే అద్భుతమైన మార్పును తీసుకురావచ్చని ఎంపీడీవో రజనీకాంత్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యమ స్థాయిలో నిర్వహించిన "స్వచ్ఛత హి సేవ"కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని అధికార యంత్రాంగం మొత్తం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రజనీకాంత్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో పాల్గొని తమ విధిగా తమ పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్త చెదారం తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు అయి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇళ్లల్లో, పాఠశాలల్లో, ఆరోగ్య కేంద్రాలలో, రైల్వే స్టేషన్లలో, బస్టాండ్లో, చెరువులలో, అన్ని సంచార ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించేటట్లు ప్రతి ఒక్క ప్రజల బాధ్యత చేపట్టేటట్లు తీసుకోవడం. మరుగుదొడ్లు కట్టుకునే ఆర్థిక స్తోమత లేని ఇతరుల కోసం రెండు గుంతల మరుగుదొడ్లు నిర్మించుకునేటట్లు చూడడం ద్వారా మన గ్రామాలు పట్టణాలు బహిరంగ మలమూత్ర విసర్జన రహితంగా కాపాడుకోవచ్చని అని ఆయన అన్నారు. ప్రజలలో స్వచ్ఛ అలవాట్లు అలవర్చుకున్నప్పుడు తద్వారా ప్రజల ప్రవర్తనలో మార్పు రావడం జరుగుతుందన్నారు. ఆనంతరం మండల అధికారులతో విద్యార్థిని ,విద్యార్థులతో, ప్రజా ప్రతినిధులతో, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రజనీకాంత్, ఎంఈఓ శైలజా, ఈవోపీఆర్డి మోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ సుమన్ రెడ్డి, ఏపీవో ఉషారాణి, వెలుగు ఏపీఎం నిర్మల, పంచాయతీ కార్యదర్శి షేక్.సిరజ్, దిలీప్ కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో విత్తనం వేసిన మెక్సికో బృందం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రపంచ వ్యాప్తంగా పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు ఆందోళన కలిగిస్తున్నాయని, ఆంధ్ర ప్రదేశ్‌లో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం అనేక సవాళ్ళకు సమాధానం చూపగలవని మెక్సికో ప్రతినిధి బృందం కు నేతృత్వం వహిస్తున్న మెక్సికో ప్రభుత్వ ఏరియా డైరెక్టర్ డియాజ్ మరియా స్పష్టం చేశారు. తిరుపతి జిల్లాలో చేస్తున్న తమ మూడు రోజుల పర్యటనలో భాగంగా మూడవ రోజు మంగళవారం రామచంద్రాపురం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో స్థానిక రైతు సి. నాగరాజు వ్యవసాయ క్షేత్రంలో స్వయంగా విత్తనాలు వేసి ఎటీఎం, ఏ గ్రేడ్, డ్రాట్ ప్రూఫింగ్ మోడళ్లను వేసే ప్రక్రియలో పాలుపంచుకొన్నారు. ఏపీసీఎన్‌ఎఫ్ ప్రోటోకాల్స్ అనుసరించి పొలం సరిహద్దులలో పంట సంరక్షణ కోసం జొన్న, మొక్కజొన్న, సజ్జ విత్తనాలు వేశారు. ప్రకృతి వ్యవసాయ పరిజ్ఞానాన్ని, అందులో దాగిఉన్న సైన్స్ ను పూర్తిగా అర్థం చేసుకొనేందుకు ఈ రోజు ప్రత్యక్షంగా ప్రకృతి వ్యవసాయ ఆదర్శ నమూనాలను వేయడంతో పాటు నేలకు ఘన జీవామృతం అందించి బీజామృతంతో విత్తన శుద్ధి చేసే ప్రక్రియ లో కూడా పాలు పంచుకొన్నారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన నాగరాజు 2017 వ సంవత్సరం నుంచి తనకున్న 2.5 ఎకరాలలో ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరిస్తున్నాడు. అనంతరం మెక్సికో బృందం కొత్త కండ్రిగ పంచాయతీ పరిధిలోని టీవీ సపార్లు గ్రామంలో ఏపీసీఎన్‌ఎఫ్ సిబ్బంది మరియు రైతు సాధికార సంస్థ (ఆర్ వై ఎస్ ఎస్ ) ఆరోగ్య పోషణ విభాగానికి చెందిన ఇంటర్న్ లతో మాట్లాడి ప్రకృతి వ్యవసాయ అమలు విధానాలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సంధర్భంగా మరియా మాట్లాడుతూ ఏపీసీఎన్‌ఎఫ్ ద్వారా ప్రజలు ముఖ్యంగా మహిళలు ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడం ఎంతగానో ఆకట్టుకొందని అన్నారు. రాష్ట్రంలో సామాన్య రైతులను శాస్త్రవేత్తలుగా తయారు చేసే విధానం అమోఘం అని కితాబు నిచ్చారు. ఆరోగ్య విభాగపు సిబ్బందితో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో హెల్త్ అండ్ న్యూట్రీషన్ విభాగం పాత్రపై అనేక సందేహాలను నివృత్తి చేసుకొన్నారు .ఆర్ వై ఎస్ ఎస్ ఆరోగ్య విభాగపు థి మాటిక్ లీడ్ డాక్టర్ రాజగోపాల్ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం వల్ల ఆరోగ్యంలో వచ్చే మార్పులను ఉదాహరణలతో వివరించారు. బృంద సభ్యులు కుప్పం బాదూరు గ్రామంలో పర్యటించి సూర్యమండలం నమూనా లో తక్కువ విస్తీర్ణంలో వివిధ రకాల ఆకుకూరలు, కాయగూరలను పండించే పద్ధతులను తెలుసుకొన్నారు. మోడల్ ను సందర్శించారు రైతు సాధికార సంస్థ ద్వారా అమలవుతున్న ఆరోగ్యం పోషణ కార్యక్రమాలను, ఫుడ్ బాస్కెట్ ఫలితాలను లబ్దిదారులను అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సీనియర్ అధికారులు చక్రాల చంద్రశేఖర, కె సురేష్ బాబు, స్మితా జాకోబ్, డాక్టర్ రాజగోపాల్, ఏపీసీఎన్‌ఎఫ్ తిరుపతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం, అదనపు మేనేజర్ పట్టాభి రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ సురేంద్ర రెడ్డి, ప్రాంతీయ టెక్నికల్ ఆఫీసర్ ఆరి రవి చంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పురపాలక సంఘం పరిధిలోని యు.పి.హెచ్.సి.కొత్తపేట నందు మంగళవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవమును పురస్కరించుకొని డాక్టర్లు, ఎ.ఎన్ ఎంలు, ఎం.ఎల్.హెచ్ పిలు మరియు ఆశా వర్కర్లతో అవగాహన కార్యక్రమము నిర్వహించారు. 1 సంవత్సరం నుండి 19 సంవత్సరముల లోపు పిల్లలు 400 మిల్లీ గ్రాముల మాత్రలను అంగన్వాడీలు, స్కూల్స్ కళాశాలల యందు ఈరోజు ఉచితంగా ఇవ్వబడునని ఎవరైనా ఈరోజు తీసుకోక పోయినా సెప్టెంబర్ 25న ఇవ్వబడునని తెలియజేసారు. పిల్లలు, కిషోర బాలల కడుపులో నులి పురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వలన నీరసంగా ఉంటారు, శారీరక మానసిక ఎదుగుదల లోపాలు కలిగి ఉంటారన్నారు. కావున ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఉచితంగా ఇవ్వబడే అల్బెండజోల్ 400మిల్లీ గ్రాముల మాత్రలను ప్రతి ఒక్కరికీ వేయించాలని తగు సూచనలు జారీచేసారు. ఈకార్యక్రమంలో యు.పిహెచ్.సి.మెడికల్ ఆఫీసర్స్ డా.దీప్ కుమార్, డా.సాయి హిమాంత్, సుపెర్వైసర్ సుమిత్ర మరియు మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.





## శివయ్య సేవలో జనసేన పార్టీ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లు దర్శనార్థం జనసేన పార్టీ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే విచ్చేయడం జరిగింది. వారికి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టేసాయి స్వాగతం పలికారు. స్వామివారి ప్రత్యేక దర్శనం తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాధవ మహేష్, ఈర్ల చిరంజీవి, వేణుగోపాల్, నక్క ప్రసాద్, షేక్ ఆరిఫ్, జానీ భాష, హుస్సేన్, మహర్షి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు చెక్కు అందుచేత

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అధిక వర్షాల కారణంగా నష్టపోయిన వరద బాధితులకు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నేత్రత్వంలో అధికారులు, సిబ్బంది తమ వంతు సహాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌కు రూ.4.90లక్షల చెక్కును మంగళవారం అందజేయడం జరిగింది.



## భక్తిశ్రద్ధలతో పౌర్ణమి పూజ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చవట గుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ఆవుదేవర నందీశ్వర



ఆలయంలో మంగళవారం రాత్రి పౌర్ణమి పూజలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. పౌర్ణమి సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు స్వామివారిని దర్శించు కున్నారు. పౌర్ణమి పూజకు ఉభయదారులగా మారేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పేట రమేష్ రెడ్డి, మేనక దంపతులు వ్యవహ రించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణారెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## 9వ వార్డులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పురపాలక సంఘం పరిధిలోని 9వ వార్డు మోడల్ కాలనీ, తోట్లిగానిపల్లి, మల్దేపల్లి, కొత్తూరు నందు కుప్పం మునిసిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జ్ పి.ఎస్. మునిరత్నం ప్రసంగిస్తూ నారా చంద్ర బాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ప్రజల వద్దకే వచ్చి



వారి సమస్యలను పరిష్కరించడం చాలా సంతోషకరమని ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన నిజమైన లబ్దిదారులు నష్టపోకుండా పతకాల లబ్ది చేకూరుతుందని ఈ కార్యక్రమంకు శ్రీకారం చుట్టిన మునిసిపల్..కమిషనరు వి.శ్రీనివాసరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేసారు. అనంతరం కమిషనరు మాట్లాడుతూ ప్రజల నుండి వివిధ రకాల సమస్యలు ముఖ్యంగా ఈ ప్రాంతము నందు స్మశానం లేనందున స్మశానమునకు..స్థలము ఏర్పాటు మరియు ఇంటి అనుభవ ధ్రువపత్రాలు మంజూరు చేయాలని కోరియున్నారు. స్వీకరించిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీ దారులకు అక్కడికక్కడే ఎండార్స్ మెంట్ జారీ చేయడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ అద్యక్షులు రాజకుమార్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సత్యేంద్ర శేఖర్, మాజీ సర్పంచ్లు గోపి, కౌన్సిలర్లు జిమ్ దాము, జాకీర్, సోమశేఖర్, తెదేపా నాయకులు నాగభూషణం, సోమశేఖర్, గనిఉల్లా, అల్లా బకాష్మరియు, ప్రజా ప్రతినిధులు, పురపాలక సంఘం సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్ట పోయిన వారికీ సహాయార్థం ఆంధ్ర ప్రదేశ్ ఎస్టి సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో విరాళం ఇవ్వడం జరిగింది. మంగళవారం శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట యస్టి సెల్ అధ్యక్షులు దారునాయక్ అధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి 150000 అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ యస్.టి.సెల్ ఆధ్యక్షులు యం సుబ్బయ్య. రాష్ట యస్.టి.సెల్ ఆధికార ప్రతినిధి పీరిగల నవీన్, జమ్మల మడుగు అధ్యక్షులు బి హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత శిక్షణా తరగతులు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఈనెల 23వ తేదీ నుండి స్థానిక తిరుచానూరు రోడ్డులోని నందమూరి తారక రామారావు నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారత కేంద్రం (మహిళా ప్రాంగణం) నందు నెలరోజులపాటు మహిళలకు టైలరింగ్ అలాగే బ్యూటీషియన్ కోర్సులపై ఉచితంగా శిక్షణా తరగతులు ఇవ్వనున్నట్లు మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ డాక్టర్ ఫర్జానా మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు హాజరయ్యే మహిళ లు 18 నుంచి 40 సంవత్సరాల మధ్య వయసు కలిగి పదవ తరగతి ఉత్తీర్ణత అయి ఉండాల న్నారు. అలాగే రేషన్ కార్డు,ఆధార్ కార్డు,విద్యార్హత సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు కార్యాలయం పని దినాలలో జిల్లా మేనేజర్‌ను సంప్రదించాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఎస్టీయులో మైనార్టీ కమిటీసభ్యుడుగా అంజార్అలీఖాన్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టియూ) రాష్ట్రస్థాయి మైనార్టీ కమిటీ సభ్యుడిగా పెద్దపంజాణి మండలంలోని బనకందొడ్డి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యా యుడు అంజాన్ఆలీఖాన్ ఎన్నికయ్యారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి మైనార్టీ కమిటీ సభ్యుడిగా పెద్దపంజాణి మండలం అంజాన్ఆలీఖాన్ ఎంపిక పట్ల మండల ఎస్టీయూ అధ్యక్షుడు బాబురెడ్డి, ప్రధానకార్యదర్శి గురుప్రసాద్, ఆర్థికకార్యదర్శి శివప్రసాద్, జిల్లా ఎస్.టి.యూ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం కింద పి హెచ్ సి పరిధిలోని అన్ని ప్రభుత్వపాఠశాల, కళాశాలల్లో నట్టల నిర్మూలన కై ఆల్బెండజోల్ మందులు పంపిణీ జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న 45 అంగన్వాడీ కేంద్రాలు, 43 ప్రభుత్వ పాఠశాలలు,2 కళాశాలలు,2 కాన్వెంట్ కేంద్రాలలోని విద్యార్థులందరికీ మధ్యాహ్నం భోజనానంతరం మాత్రలు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో మింగించారు. సరాసరి 3,891 విద్యార్థులకు గాను 3878 మంది విద్యార్థినీ విద్యార్థులకు మందులు అందజేశారు. 99.4% శాతం నమోదు అయినట్లు సిహెచ్ఓ సంపూర్ణమ్మ తెలియజేశారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం,ఎం జె పి గురుకులం, ఏకొల్లు హై స్కూల్లతోపాటు అన్ని విహెచ్‌సిల పరిధిలో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఎక్కడ అవాంతరాలు జరగకుండా ఆరోగ్య సిబ్బందిపర్యవేక్షణలో పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సంపూర్ణమ్మ,ఎం ఎల్ హెచ్ పి మౌనిక,ఏఎన్ఎం శ్రావణి,డోరతి,హెల్త్ అసిస్టెంట్ సుధాకర్ ప్రిన్సిపాల్ పార్వతి,కళాశాల నర్స్ సుమతి కార్యక్రమాన్ని నిర్వహించా రు. అదేవిధంగా నేలపట్టు, నెల్లూరు పల్లి ముచ్చలగుంట,నెలబల్లి గ్రామాల్లో సూపర్వైజర్ గోపి కిరణ్ పర్యవేక్షణలో,ఆరోగ్య సిబ్బందివెంకమ్మ,విజయ్ కుమార్,రమణమ్మ, ఎం ఎల్ హెచ్ పితస్లీమ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని పూర్తి చేశారు. హెచ్ వి మైథిలి దొరవారిసత్రం ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మాత్రమే మింగించారు.



## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తి పట్టణం గవర్నమెంటు హాస్పిటల్‌లో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ సుమారు 250 మంది ఔట్, ఇన్ పేసెంట్స్‌లకు వివిధ రకాల పండ్లు, పాలు, బ్రెడ్స్ రోగులందరికి పంపిణీ చేశారు. కోలా ఆనంద్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ అంచెలంచలుగా పార్టీలో ఎదిగి గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 2014 నుంచి వరసగా మూడోసారి దేశ ప్రధానిగా కొనసాగుతూ, దేశం కోసం, ధర్మం కోసం పుట్టిన నరేంద్ర మోదీ పుట్టిన రోజు సంద్భంగా కోలా ఆనంద్ ఘనంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి, ఆయనకు ఘనంగా జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. నరేంద్రమోడీ ప్రపంచ దేశాలలో భారతదేశ చరిత్ర ఇమిడింప చేసే విధంగా దేశ ప్రధానిగా ప్రపంచ అగ్ర నాయకుడుగా ఖ్యాతిని ఆర్జించిన ఏకైక జనాకర్షక పెద్దయనగా కీర్తిని సాధించిన నాయకులు నరేంద్ర మోదని కోలా ఆనంద్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, ముఖ్యాధితులుగా జిల్లా పార్టీ ఇన్చార్జి పార్థ సారధి, జిల్లా




ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, జిల్లా కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీమోర్చా సభ్యులు ఎస్వీ రమణ, మండల అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, వేడం కృష్ణయ్య, పుణ్యం డిల్లీ కుమార్, సుబ్రమణ్యం రాజు, కన్నా వెంకటేశ్వర్లు, జీవి అమర్నాథ్, చొక్కని రవి చంద్ర, కోనేటి అయ్యప్ప, రవి, చెందు, బొక్కశం యుగంధర్, డాక్టర్ నారాయణ, రవి ఆచ్చారి, సురా బిందు కుమార్, నంద్ర విద్య సాగర్, కుమార్, శివ, పసుపులేటి మురళీ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గం

### విద్యార్థుల పోరాటానికి నా మద్దతు : తిరుపతి ఎంపీ

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఏపీలో 2019 నుంచి 24 వరకు విద్యా వ్యవస్థలో సమూలంగా ప్రక్షాళన జరిగిందని తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి తెలిపారు. తిరుపతిలో సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వైద్య కళాశాలల ప్రైవేటీకర ణను నిరసిస్తూ చేపట్టిన అఖిలపక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ మాట్లాడుతూ చిన్న పిల్లలు మొదలుకుని వైద్య విద్యార్థులు చదువుకునే కళాశాలల వరకూ మెరుగైన వసతుల కల్పనకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం వేలాది కోట్లు ఖర్చు చేసిందన్నారు. నాడు –నేడు ద్వారా పాఠశాలలతో పాటు పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలను అభివృద్ధి చేశామన్నారు. ఉద్యోగుల్ని నియమించామన్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడంతో, కోవిడ్ సమయంలో ట్రీట్మెంట్ కోసం చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలోనే ఎక్కువ మంది విద్యార్థులు వైద్య విద్యను అభ్యసిస్తున్నారని, అందుకోసం మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడానికి జగన్ ముందుకొచ్చా రన్నారు. ఇందులో భాగంగా 17 వైద్య కళాశాలలను, వాటికి అనుబంధంగా పారా మెడికల్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలను తీసుకొచ్చారని ఎంపీ గురుమూర్తి తెలిపారు. దీని వల్ల ఎక్కువ మంది వైద్య విద్యను అభ్యసించేలా , అలాగే ప్రజలు ట్రీట్మెంట్ పొందేలా ప్రణాళికల్ని తమ ప్రభుత్వం రూపొందించినట్టు ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి ఎలాంటి మేలు చేయకపోగా, ఇచ్చిన మెడికల్ సీట్లను తమకొద్దని కేంద్రానికి రాయడం దుర్మార్గమని ఎంపీ తెలిపారు. తమకు ఎక్కువ మెడికల్ సీట్లు కావాలని అన్ని రాష్ట్రాలు కోరుతున్నట్టు ఎంపీ చెప్పుకొచ్చారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం మాత్రం ఇందుకు వ్యతిరేకంగా ఎన్ఎంసీకి లేఖ రాసి, విద్యార్థుల భవిష్యత్‌ను కాలరాసేలా వ్యవహరించిందని ఆయన మండిపడ్డారు. అయితే ఈ పరిణామా లన్నీ వారి భవిష్యత్‌కు శరాఘాతంగా పరిణమించాయని ఎంపీ విమర్శించారు. పక్క రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణాలో 8,700 సీట్లు, తమిళనాడులో 10,600, కర్నాటకలో 11, 650 సీట్లు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 6,150 సీట్లు మాత్రమే ఉన్నట్టు ఎంపీ తెలిపారు. కొత్తగా రావాల్సిన కళాశాలల ద్వారా అదనంగా 1,750 సీట్లు కోల్పోయామని డాక్టర్ మద్దిల గురుమూర్తి తెలిపారు. నీట్ కటాఫ్ మార్కులు పెరగడం వల్ల చాలా మంది విద్యార్థులు నష్టపోయినట్టు ఎంపీ తెలిపారు. ఈ పోరాటంలో తుది వరకూ తాను అండగా వుంటానని ఆయన భరోసా ఇచ్చారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన అఖిలపక్ష సమావేశంలో అన్ని విద్యార్థి సంఘాల రాయలసీమ రీజన్ నాయకులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన శ్రీకాళహస్తి అటవీ అధికారులు

**శ్రీకాకహస్తి, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కొత్త నగర వనాలను ఏర్పాటు చేయుటకు ఆమోదం తెలిపింది. శ్రీకాళహస్తి నియోజకవర్గం కైలాసగిరి నగర వనంను మంజూరు చేయడం జరిగింది. కొత్త నగర వనాలలో 100 మొక్కలు నాటాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు జారీచేసియున్నది. జిల్లా అటవీ అదికారి సతీష్ ఆధ్వర్యంలో వివిధ జాతులకు సంబందించిన 100 మొక్కలను



కైలాసగిరి నగరవనంలో నాటడం జరిగింది. జిల్లా అటవీ అధికారి సతీష్ మాట్లాడుతూ శ్రీకాళహస్తికి నగరవనం మంజూరు కావడం చాలా సంతోషంగా ఉన్నదని. ఇకటి రెండు సంవత్సరాలలో అన్ని హంగులతో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ నగర వనంలో మియావాకి ప్లాంటేషన్, నక్షత్రవనం, రాసి వనం, వాకింగ్ పాత్, ట్రెక్కింగ్ కొన్ని సాహస క్రీడలను కూడా శ్రీకాళహస్తి నియోజక వర్గం ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖాధికారి సతీష్, ఉప మండల అటవీశాఖాధి కారి జ్ఞాన ప్రకాష్ రావు, అటవీ క్షేత్రాధికారి లోకేష్ బైరాజు కండ్రిగ వి ఎస్ ఎస్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొనడం పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 74 వ జన్మదిన



వేడుకలను మండలంలోని పాలచురు గిరిజన కాలనీ నందు తిరుపతి జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి ఆదేశాలు మేరకు మండల అధ్యక్షులు గోగుతొట్టి మురళీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మండల బీజేపీ అధ్యక్షులు మురళీ మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగతి చెందిందన్నారు.ప్రజల కోసం,దేశం కోసం ఆలోచన చేసే మోదీ నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం పాలచురు గిరిజన కాలనీ లో ఉన్న 80 కుటుంబాలకు పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కలిచేటి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ కృష్ణయ్య

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** దొరవారిసత్రం మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలను మంగళవారం స్థానిక ఎంఈఓ కృష్ణయ్య-2 తనిఖీ చేయడం జరిగినది,ఈ సందర్భంగా ముందుగా పాఠశాలకు చెందిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు అంతే కాకుండా విద్యార్థుల యొక్క హాజరు పట్టికను పరిశీలించి విద్యార్థులు యొక్క విద్యా విధానాన్ని గురించి,విద్యార్థులను



అడిగి తెలుసుకున్నారు, అనంతరం మధ్యాహ్నం సమయంలో విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించి విద్యార్థులతోపాటు భోజనాన్ని రుచి చూడడం జరిగింది. మధ్యాహ్నం భోజనం నిర్వాహకులకు సలహాలు సూచనలు అందించారు, ప్రభుత్వం అమలు చేసిన మెనూ ప్రకారమే విద్యార్థులకు అందించాలి అలా చేయని యెడల అట్టివారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు భోజన సమయంలో పలు జాగ్రత్తలు పాటించాలని భోజనం ముందు, భోజనం తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుక్కునే విధంగా చర్యలు చేపట్టాలని నిర్వాహకులకు తెలియజేశారు, భోజనం వండే సమయంలో పాత్రలపై మూతలు వేయాలని జాగ్రత్తలను తెలియజేశారు,వీరితో పాటు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంగమ్మ, తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛత హి సేవాపై ప్రతిజ్ఞ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎస్ఎస్‌బి ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలో



పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బృందాదేవి శ్రీకాళహస్తి మున్సిపాలిటీ ఇన్చార్జి కమిషనర్ లలిత ఆధ్వర్యంలో విద్యార్థులు. ఉపాధ్యాయులు స్వచ్ఛత హి సేవా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ర్యాలీని నిర్వహిస్తూ మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ లలిత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బృందాదేవి మాట్లాడుతూ ఈనెల 17న ప్రారంభించి అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి వరకు కొనసాగించడం జరుగుతుందన్నారు. సమాజంలో ప్రతి వ్యక్తి పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండటంతో పాటు సమాజహితం ఆశించి పరిశుభ్ర సేవను అలవర్చుకోవాలని ప్రజలకు అవగాహన కలిగిస్తూ నేడు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు ప్రారంభించామని, నేటి నుంచి గాంధీ జయంతి వరకు వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

## ప్రతి అడుగు స్వచ్ఛత వైపు




**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతి అడుగు స్వచ్ఛత వైపు వేయాలని నగర మేయర్ ఎస్. అముద, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ పిలుపునిచ్చారు. స్వచ్ఛతాహీ సేవ-2024 కార్యక్రమంలో భాగంగా మంగళవారం నగరపాలక కార్యాలయ ఆవరణంలో అధికారులు, నగరపాలక ఉద్యోగులు "స్వచ్ఛత ప్రతిజ్ఞ" చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తాము ఉండే పరిసరాలను, తమ ప్రాంతాలను శుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ.. స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించి.. పదేళ్లు పూర్తయిన సందర్భంగా స్వచ్ఛతాహీ సేవ -2024 కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని.. ఇందులో భాగంగా చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోనూ అక్టోబర్ రెండో తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమాల్లో నగరపాలక అధికారులు, ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులు, నగర ప్రజలు, యువత, విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత అంశంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా నగరపాలక అధికారులు, ఉద్యోగులు, వార్డు పర్యావరణ పారిశుధ్య కార్యదర్శులు "స్వచ్ఛత ప్రతిజ్ఞ" చేశారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, ఎంఈ గోమతి, డీఈ వెంకట ప్రసాద్, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఏఈలు పాల్గొన్నారు.



## హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారం తో నవజీవన్ ఆర్గనైజేషన్-సి.సి- పి.యు-ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో "మీకు తెలుసా" కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సునుమంగళవారం దొరవారిసత్రం లోని ఏకొల్లు హైస్కూల్ నందు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో హైస్కూల్ హెడ్ మాస్టర్ అయిన సి.హెచ్. నరసింహారావు, నవజీవన్ సి.సిపి.యు ప్రాజెక్ట్ మేనేజర్ బాలాజి, ఓ.ఆర్.డబ్ల్యూ ఐశ్వర్య, ఎ.యన్.యమ్ హరిత, పి.ఇ నాగార్జునమ్మ, 70 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. తడ మండలంలోని కాదలూరు గ్రామంలో కూడా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో 60 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. వీరిలో 20 మందికి ఏఎన్ఎం హరిత హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి వారి స్థితిని వారికి తెలియజేశారు.

## విరివిగా చెట్లను పెంచుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:**

విరివిగా చెట్లను నాటుదాం.. పర్యావరణ కాలుష్యాన్ని కాపాడుకుందాం అంటూ ఈరోజు దొరవారి సత్ర మండల పరిధిలోని నేషనల్ హైవే సిబ్బంది పర్యవేక్షణలో మంగళవారం" ఏక్ పద్ మాకి సేవ నామ్ స్వచ్ఛత సేవ" కార్యక్రమం కింద జాతీయ రహదారిపై పలు మొక్కలను నాటారు. మావిళ్ళపాడు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేసి చెట్లు పెంచడంలో మనకు కలిగే ఉపయోగాలు, కాలుష్య నిర్మూలన వంటి వాటి గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం కింద ప్రతి సచివాలయ పరిధిలోని సిబ్బంది పాఠశాల విద్యార్థుల చేత ర్యాలీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోహైవే అథారిటీ సిబ్బంది,ఆశ వాలంటీర్ లక్ష్మి,హైవే అంబులెన్స్ నర్స్ పద్మ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుమలత, ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.



## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం తెలుగు గంగ కాలనీ ఎస్ ఎస్ బి స్కూలులో మునిసిపల్ అధికారులు ఏర్పాటు చేసిన స్వచ్ఛత హీసేవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి పట్టణ టిడిపి అధ్యక్షులు జి విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇంటి పరిసరాలను స్కూలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అలా ఉంచుకున్నట్లయితే మనం ఆరోగ్యంగా ఉంటామని అలాగే స్వచ్ఛమైన నీరు త్రాగడం ద్వారా పూర్తి ఆరోగ్యంగా ఉంటామని విద్యార్థులందరూ దీన్ని గమనించాలని. తల్లిదండ్రులకు చెప్పాలని మన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. శ్రీకాళహస్తి భాస్కర్ పేటలో గల పీహెచ్‌సి సెంటర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు విద్యార్థులకు ఉచిత వైద్యం అందించి మందులు ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు కడుపులో నులిపురుగులు చేరకుండా ఉండేందుకు మాత్రలు జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ, ఏఈ స్కూలు హెడ్‌మిస్ బృంద మేడం. ఉపాధ్యాయులు, స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

